జనం

రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 299, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -03 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

నా దారి రహదారి.. ఎక్కడా తగ్గేదేలే..!



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడితో భేటీ అంటే హంగామా కాస్త ఎక్కువగానే ఉంటుంది. అగ్రదేశాధ్యక్షుడు ముందు మిగతా దేశాధ్యక్షులు చాలా నెమ్మదిగా వ్యవరిస్తారనే భావన మనలో చాలామందికే ఉంటుంది. . మరి అందరి దేశాధినేతలు వలే ఉంటే చెప్పుకోవడానికి ఏముంటుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడి జెలెన్‌స్కీ ష్టైలే సెపరేటు. 'నలుగురు వెళ్లే దారిలో నేను వెళ్లను.. నా దారి రహదారి' అనే ముక్కుసూటితనం జెలెన్‌స్కీలో కనిపిస్తూ ఉంటుంది. రష్యాతో యుద్ధం మొదలుకొని,

స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో హీరోలుగా చూపిస్తున్నారు: వెంకయ్యనాయుడు



హైదరాబాదులో నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ

హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హీరోల పాత్రలపై దర్శకులు తీరు మార్చుకోవాలని హితవు

హైదరాబాద్, : దేశంలో సినీ రంగం పోకడలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

'ఎస్ఎల్బీసీ దగ్గరకు వెళ్లేందుకు సీఎంకు టైం లేదు'

ఇక మున్సిపల్ పాలనపై సీఎం రేవంత్ కు పట్టులేదు


ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఇన్ని రోజులైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి



అక్కడకు వెళ్లే టైం లేదన్న బీజేపీ ఎంపీ రఘునందన్ రావు

హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఇన్ని రోజులైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అక్కడకు వెళ్లే టైం లేదని విమర్శించారు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడిన రఘునందన్ రావు..

ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద 9వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు



- ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో చిక్కుకుపోయిన 8 మంది
- నాలుగు మృతదేహాలు వెలికితీసే అవకాశం!

హైదరాబాద్, : ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది గల్లంతవడం తెలిసిందే. వారు బతికుండే అవకాశాలు

ఎస్ఎల్బీసీ టన్నెల్ లోకి వెళ్లి సహాయక చర్యలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

- ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- 8 మంది గల్లంతు... ఇప్పటికీ తెలియరాని ఆచూకీ
- గత 9 రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యలు
- ఏదో ఒకటి చేయాలని మోదీ అనుకున్నా... కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు: రేవంత్ రెడ్డి
- వనపర్తిలో నేడు ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభ
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు



హైదరాబాద్, : నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ 14వ కిలోమీటరు వద్ద జరిగిన ప్రమాదంలో 8 మంది చిక్కుకుపోగా, నేటికి 9వ రోజు కూడా వారి ఆచూకీ తెలియరాలేదు.

సారీ రాజన్న నా మీద కోపం.. నీ మీద తీసిండ్రూ : కేటీఆర్



సిరిసిల్ల రూరల్, : మీకే కాదు ఎవరికి అన్యాయం జరిగినా కాపాడుకుంటామని.. నామీద కోపంతో సిరిసిల్ల కలెక్టర్ నిన్ను అరెస్ట్ చేసి జైలుకు పంపిండు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రైతు రాజిరెడ్డితో అన్నారు. ఈ మేరకు ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో ఇటీవల అక్రమ కేసుతో జైలుకు వెళ్లి వచ్చిన రైతు రాజిరెడ్డిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా రైతు రాజిరెడ్డితో మాట్లాడారు. కేసీఆర్ కూడా కక్ష సాధింపు రాజకీయాలు చేయాలి అనుకుంటే వీళ్ళు ఎవరైనా మిగిలే వాళ్ళు కాదు కదా అన్నారు. బాధపడుకుర్రి.. భయపడకుర్రి.. ఎవ్వలకేమైనా ఇదే రకంగా కాపాడుకుంటా.. అండగా ఉండి ఆదుకుంటానని భరోసానిచ్చారు కేటీఆర్. గరీబోళ్లకు కులం మతం ఉండదు.. నీకు నిజంగా అసైన్డ్ భూమి ఉంటే ఉండనీ.. ఎందుకు ఉండొద్దు. అసైన్డ్ భూమి అనేదే పేదలకు ఇచ్చేది కదా అని కేటీఆర్ పేర్కొన్నారు. 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో మేము కక్షలు చేయలే.. మేమే కక్షపూరితంగా వ్యవహరిస్తే వాళ్ళు ఉండేవాళ్ళ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్.

పోసాని కేసులో ముందస్తు బెయిలు కోసం హైకోర్టుకు సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డి



- వారిద్దరు ఇచ్చిన స్క్రిప్ట్ ఆధారంగానే నడుచుకున్నానని పోసాని వాంగ్మూలం
- దీని ఆధారంగా సజ్జల, భార్గవరెడ్డిని అరెస్ట్ చేసే అవకాశం
- తాము అమాయకులమని, ముందస్తు బెయిలు ఇవ్వాలని కోర్టును ఆశ్రయించిన తండ్రీకొడుకులు

ఏపీలో ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్: మంత్రి నారా లోకేశ్



- లీప్ అమలుపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం
- ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీఓ 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై రేపు శాసనసభ్యులతో వర్క్ షాపు

అమరావతి,: దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు.

మహిళలకు సీఎం చంద్రబాబు అదిరిపోయే శుభవార్త!

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆర్థిక భరోసా కలిగించేలా నిర్ణయం
- ఈనెల 8వ తేదీ నుంచి మహిళలకు ఉపాధి కల్పించేలా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించనుంది
- 1,02,832 మంది మహిళలకు కుట్టుమిషన్లను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం




అమరావతి,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని చెప్పే ప్రయత్నం చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆర్థిక భరోసా కలిగించేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఈనెల 8వ తేదీ నుంచి మహిళలకు ఉపాధి కల్పించేలా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించనుంది.

టైలరింగ్ లో మహిళలకు శిక్షణ

టైలరింగ్ లో నిష్ణాతుల ఆధ్వర్యంలో 90 రోజులపాటు వారికి శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే ఏపీలో చంద్రబాబు సర్కార్ మహిళలకు


బాబు దగ్గరకే దగ్గుబాటి... అందుకోసమేనా..

- రాజకీయాల్లో ఎవరేమిటి అన్నది కాలం నిర్ణయిస్తుంది
- ఎన్టీఆర్ మరణం తరువాత ఆయన బీజేపీ కాంగ్రెస్ లలో చేరారు
- 2029 నాటికి టీడీపీ టికెట్ ని హితైష్ కి ఇస్తారా
- 2019లో ఆయన వైసీపీలో చేరి పర్చూరు నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు



అమరావతి,: రాజకీయాల్లో ఎవరేమిటి అన్నది కాలం నిర్ణయిస్తుంది. కానీ ఎవరు ఎలా ఎదగాలి అన్నది వారి రాజకీయ వ్యూహాలను బట్టే ఉంటుంది. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ పెట్టినపుడు పెద్దల్లుడు దగ్గుబాటి ఆయన వెంటే ఉన్నారు. రాజకీయాల్లో

తిరుమల కొండపై వసతి గదుల కేటాయింపులో కొత్త రూల్... గమనించారా?




ఇకపై దర్శన టికెట్ ఉంటేనే వీఐపీలకు గదుల కేటాయింపు

దళారీ వ్యవస్థకు చెక్ పెట్టేలా టీటీడీ నిర్ణయం

ఈ విధానం మెరుగైన ఫలితాలు ఇస్తోందన్న బోర్డు వర్గాలు

అమరావతి,: తిరుమల కొండపై వీఐపీలకు వసతి గదుల కేటాయింపు విధానంలో టీటీడీ కొత్త రూల్ తీసుకువచ్చింది.

నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు.... దాని ప్రకారమే నడుచుకుంటున్నా



హైదరాబాద్ కవాడిగూడలో కిషన్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రెస్ మీట్

రెండు తెలుగు రాష్ట్రాల కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారని వెల్లడి

వరంగల్ ఎయిర్ పోర్టు క్లియరెన్స్ తన హయాంలో జరగడం సంతోషదాయకమని వివరణ

ఒకప్పుడు వరంగల్ ఎయిర్ పోర్టు ఆసియాలోనే అతి పెద్దదని స్పష్టీకరణ

అమరావతి,: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేడు

స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో హీరోలుగా చూపిస్తున్నారు: వెంకయ్యనాయుడు

హైదరాబాద్, : దేశంలో సినీ రంగం పోకడలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమాల్లో హీరో పాత్రల తీరుపై దర్శకులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఒకప్పుడు సినిమాల ద్వారా ప్రజలకు మంచి సందేశం వెళ్లేదని... ఇప్పుడు స్మగ్లర్లు, దేశ ద్రోహులు, సమాజంలో తప్పుడు విధానాలు పాటించేవాళ్లతో హీరో పాత్రలకు రూపకల్పన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, దీనివల్ల ఎలాంటి సందేశం వెళుతుందో దర్శకులు ఒకసారి ఆలోచించాలని అన్నారు. చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని, దీని ప్రభావం పిల్లలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సినిమా రంగం బాధ్యతాయుతమైన మాధ్యమంగా ఉండాలని వెంకయ్యనాయుడు అభిలషించారు. ఇటీవల కన్నుమూసిన తెలుగు చిత్ర పరిశ్రమ తొలి తరం నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ నేడు హైదరాబాదులో ఫిలింనగర్ కల్చరల్ క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు.

‘ఎస్ఎల్బీసీ దగ్గరకు వెళ్లేందుకు సీఎంకు టైం లేదు’

మొదటి పేజి తరువాయి

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడిన రఘునందన్ రావు.. గత ఎనిమిది రోజులుగా సీఎం రేవంత్.. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద స్థలిని సందర్శించే తీరిక లేదన్నారు. తెలంగాణలో పాలన పడకేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ‘రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ లేకుండా రేవంత్ ఢిల్లీ వెళ్లి వచ్చారు.. రేవంత్ ఒకవేళ కలిస్తే ఒక్క ఫోటో కూడా ఎందుకు విడుదల చేయలేదు. పేరుకే పీసీసీ అధ్యక్ష పదవి బీసీకి ఇచ్చారు. సీఎం పదవి బీసీలకు ఇవ్వాలని అధిష్టానానికి లేఖ రాయాలని పీసీసీ చీఫ్ గా ఉన్న మహేస్ కుమార్ గౌడ్ కు సూచిస్తున్నా. జీహెచ్ఎంసీలో ఒక అధికారికి ఐదేళ్లుగా డిప్యూటేషన్ మీద పని చేస్తున్నారు. ఇక మున్సిపల్ పాలనపై సీఎం రేవంత్ కు పట్టులేదు. మమునూరు ఎయిర్ పోర్ట్ గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ కు లేదు. గద్వాల ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్ లో తన ఫోటో కాంగ్రెస్ ఫ్లెక్సీలో వేస్తున్నారని ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. కిషన్ రెడ్డి సౌమ్యుడు.. ఆయన గురించి మాట్లాడే హక్కు రేవంత్ కు లేదు. ఆరు మంత్రి పదవులు భర్తీ చేసుకోలేని పరిస్థితి రేవంత్‌ది ‘త్రిభాషా సిద్ధాంతానికి పునాదులు వేసింది కాంగ్రెస్. కాంగ్రెస్ సిద్ధాంతానికి వ్యతిరేకంగా రేవంత్ మాట్లాడుతున్నారు. తెలంగాణలో ఉర్దూ భాష ఎందుకు రాస్తున్నారు. 90 శాతం జనాలకు ఉర్దూ రాకపోయినా ఎందుకు బోర్డులపై రాస్తున్నారు. ఎవరికి భయపడి ఉర్దూ భాష రాస్తున్నారు. అసెంబ్లీలో అక్బరుద్దీన్ అనుమతి తీసుకొని రేవంత్ తెలుగులో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నేతలు పార్లమెంట్ లో ఏ భాషలో మాట్లాడతారు. వ్యక్తిగత విమర్శలపై మేం మాట్లాడగలం . సిద్ధాంతం మీద, ప్రజా సమస్యలపై చర్చకు సిద్ధం. వేదిక, సమయం చెప్పాలని సీఎం రేవంత్ కు సవాల్ విసురుతున్నా. కేటీఆర్ మీద ఏసీబీ కేసు పెట్టింది.. ఇక్కడ కేంద్రానికి ఏం సంబంధం.. రేవంత్ ను ఏసీబీ అరెస్ట్ చేసిన విషయం మరిచిపోయినట్లున్నారు. కేసీఆర్ ను అరెస్ట్ చేయడానికి రేవంత్ భయపడుతున్నారు’ అంటూ రఘునందన్ రావు మండిపడ్డారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద 9వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు


హైదరాబాద్, : ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది గల్లంతవడం తెలిసిందే. వారు బతికుండే అవకాశాలు పూర్తిగా అడుగంటిపోయాయి. మృతదేహాల వెలికితీతకు సహాయక చర్యలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇవాళ 9వ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, నేవీ, ర్యాట్ హోల్ మైనర్స్, పోలీసులు, హైడ్రా టీమ్, సింగరేణి బృందం, పలు ప్రైవేటు కన్ స్ట్రక్షన్ కంపెనీల బృందాలు తవ్వకాలు ముమ్మరం చేశాయి. కాగా, ఇవాళ నాలుగు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిరంతరంగా నీటి ఊట వస్తుండడంతో తవ్వకాలకు అడ్డంకిగా మారుతోంది. పూడికను, కత్తిరించిన టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలను బయటికి తరలించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కన్వేయర్ బెల్ట్ ఇప్పటికీ అందుబాటులోకి రాకపోవడంతో సహాయక చర్యల్లో ఆశించిన వేగం కనిపించడంలేదు! కాగా, సహాయక బృందాలు షిఫ్టుకు 120 మంది చొప్పున 3 షిఫ్టుల్లో పనిచేస్తున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి బృందాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి. సహాయక చర్యల్లో మొత్తం 18 ఏజెన్సీలు, 700 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.

సారీ రాజన్న నా మీద కోపం.. నీ మీద తీసిండ్రూ : కేటీఆర్

మొదటి పేజి తరువాయి

10 ఏళ్ల కేసీఆర్ పాలనలో మేము కక్షలు చేయలే.. మేమే కక్షపూరితంగా వ్యవహరిస్తే వాళ్ళు ఉండేవాళ్ళ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్. కేసీఆర్ మన ప్రభుత్వ పాలనలో.. మన పని మనం చేసుకుంటూ.. ప్రజలకు అండగా ఉండమన్నారు. కాంగ్రెసోళ్లు వచ్చినా, బీజేపోళ్లు వచ్చినా వాళ్లకు లాభం చేసినం కానీ నష్టం చేయలేదని కేటీఆర్ తెలిపారు. ఒక పేదోడు బతుకుదెరువు కోసం టీ స్టాల్ పెట్టుకుంటే దాన్ని కూడా తీసేసిన దరిద్ర ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని కేటీఆర్ మండిపడ్డారు. మళ్లా మంచి రోజులు వస్తాయనీ ఇప్పుడు, అప్పుడు మీకు అండగా నేనే ఉంటానని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం ఉన్న చెప్పండి.. అండగా ఉంటానని భరోసానిచ్చారు. అంతకుముందు రాజిరెడ్డి కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు సైతం ధైర్యం చెప్పారు. కేటీఆర్ వెంట న్యూస్ క్యాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మండల అధ్యక్షుడు రాజన్న, మాజీ జడ్పీటీసీ అంతయ్య, మాట్ల మధు, విజేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్ కోడూరి భాస్కర్ గౌడ్, పార్టీ నాయకులు ఉన్నారు.

పోసాని కేసులో ముందస్తు బెయిలు కోసం హైకోర్టుకు సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డి



అమరావతి,: వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి ముందస్తు బెయిలు కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. సినీ నటుడు పోసాని కృష్ణ మురళి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిని అరెస్ట్ చేసే అవకాశం ఉండటంతో ముందస్తు బెయిలు కోసం వారు పిటిషన్ పెట్టుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వారి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో అరెస్ట్ అయిన పోసాని.. పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించారు. వైసీపీ నేత, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు, వైసీపీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ఆధారంగానే తాను ప్రెస్‌మీట్లలలో, సోషల్ మీడియాలో వారిని బూతులు తిట్టానని, విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడానంటూ వాంగ్మూలం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వారిద్దరినీ అరెస్ట్ చేసే అవకాశం ఉండటంతో ముందస్తు బెయిలు కోసం పిటిషన్ పెట్టుకున్నారు. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలో నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేస్తారన్న ఆందోళన ఉందని, ముందస్తు బెయిలు ఇవ్వాలని సజ్జల, భార్గవరెడ్డి ఆ పిటిషన్‌లో కోరారు. తాము అమాయకులమని, తమను అనవసరంగా ఈ కేసులో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పోసాని తమ పేర్లను వాంగ్మూలంలో చెప్పారని, అది తప్ప ఇందులో తమ పాత్ర ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవన్నారు. రాజకీయ ప్రతీకారంతో తప్పుడు కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గుంటూరు జిల్లాలో, పులివెందులలో తమకు శాశ్వత నివాసాలు ఉన్నాయని, తప్పించుకుపోయే ప్రశ్నే లేదని, అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారి ముందు హాజరవుతామని అన్నారు. కాబట్టి తమను ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిలు మంజూరు చేయాలని ఆ పిటిషన్‌లో వారు అభ్యర్థించారు.

ఏపీలో ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్: మంత్రి నారా లోకేశ్



అమరావతి,: దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో నిన్న ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీవో 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈ నెల 3వ తేదీన శాసనసభ్యులతో వర్క్ షాప్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పీజీ ఫీజు రీఎంబర్స్‌మెంట్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని చెప్పారు. అమరావతిలో ఏఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, కేపీఎంజీ ప్రతినిధులు నారాయణన్ రామస్వామి, సౌమ్య వేలాయుధం, వి.మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

నా దారి రహదారి.. ఎక్కడా తగ్గేదేలే..!

మొదటి పేజి తరువాయి

‘నలుగురు వెళ్లే దారిలో నేను వెళ్లను.. నా దారి రహదారి’ అనే ముక్కుసూటితనం జెలెన్‌స్కీలో కనిపిస్తూ ఉంటుంది. రష్యాతో యుద్ధం మొదలుకొని, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో నిన్నటి చర్చల వరకూ జెలెన్‌స్కీ ప్రత్యేక పంథాలోనే వెళుతున్నారు. ఎక్కడా తగ్గేదే లే.. నా రూటే సెపరేట్ అన్న శైలి ఆయనలో కనిపిస్తోంది. ట్రంప్ తో భేటీ అయ్యే క్రమంలో కూడా జెలెన్‌స్కీ సాధారణంగానే వచ్చారు. ఎక్కడ హంగు, ఆర్భాటం లేకుండా వైట్ వైస్ లో దర్శనమిచ్చారు. అయితే జెలెన్‌స్కీ కనీసం సూట్ కూడా ధరించకుండా ట్రంప్ తో భేటీ కావడంపై అక్కడ ఉన్న ఒక రిపోర్టర్ లో ఆసక్తిని పెంచింది. ఉండబట్టలేక అడిగేశాడు.

సూట్ ధరించకపోతే నీకేమైనా నష్టమా?

అయితే దీనికి కూడా జెలెన్‌స్కీ తనదైన స్టైల్ లోనే సమాధానమిచ్చారు. ‘సూట్ ధరించకపోతే నీకేమైనా సమస్యా.. లేక ఏమైనా నష్టమా? అంటూ జెలెన్‌స్కీ అనడంతో సదరు రిపోర్టర్ కాస్త కంగుతిన్నాడు. దాన్ని సరిచేసుకునే క్రమంలోనే ఆ రిపోర్టర్.. కాదు కాదు.. చాలా మంది అమెరికన్లలో ఒక భావన ఉంది. వైట్ హౌస్ ఆఫీస్ కి హాజరయ్యే క్రమంలో డ్రెస్ కోడ్ కు విలువ ఇవ్వరనే అమెరికన్లు అనుకుంటూ ఉంటారు అంటూ సర్దుకునే యత్నం చేశాడు రిపోర్టర్..



ఆ రోజు వచ్చినప్పుడే సూట్ ధరిస్తా..

దీనికి ప్రతిగా జెలెన్‌స్కీ స్పందిస్తూ.. ‘ నేను కచ్చితంగా సూట్ ధరిస్తా, రష్యా? ఉక్రెయిన్ యుద్ధం ముగిసిన క్షణమే నేను సూట్ ధరిస్తా. ఆ రోజు వచ్చినప్పుడు నేను సూట్ ను కచ్చితంగా వేసుకుంటాను. డ్రెస్ కోడ్ ను బట్టి వ్యక్తిత్వాన్ని డిసైడ్ చేయొద్దు.. మీలాగ. థాంక్యూ’ అంటూ సమాధానమిచ్చారు.

జెలెన్‌స్కీ మద్దతుగా నెటిజన్లు..

జెలెన్‌స్కీ ఇచ్చిన సమాధానానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. అసలు డ్రెస్ కోడ్ ను అంతగా పట్టించుకోవాల్సిన అవసరం ఏంటని అంటున్నారు. అలా అయితే ట్రంప్ తొలి క్యాబినెట్ సమావేశానికి ఎలన్ మస్క్ సూట్ తో ఎందుకు రాలేదు.. కేవలం టీ షర్ట్ మాత్రమే ఎందుక ధరించారు అని ఒక నెటిజన్ ప్రశ్నించగా, అసలు మిమ్ముల్ని ఆ క్వశ్చన్ అడిగిన రిపోర్టర్ సూట్ ఎందుకు ధరించలేదో అడగండి’ అంటూ మరొకరు నిలదీశారు. ఇలా జెలెన్‌స్కీపై ఏ రకంగా చూసినా ప్రశంసల వర్షం కురుస్తూనే ఉంది. అమెరికాతో పెట్టుకున్నప్పుడు భవిష్యత్ లో పరిస్థితులు ఎలా ఉంటాయో అని కొందరు ఆందోళన చెందుతున్నప్పటికీ ప్రస్తుతానికి జెలెన్‌స్కీకి మద్దతు మాత్రం పెద్ద ఎత్తులోనే లభిస్తూ ఉండటం విశేషం.

ఎస్ఎల్బీసీ టన్నెల్ లోకి వెళ్లి సహాయక చర్యలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, : నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ 14వ కిలోమీటరు వద్ద జరిగిన ప్రమాదంలో 8 మంది చిక్కుకుపోగా, నేటికి 9వ రోజు కూడా వారి ఆచూకీ తెలియరాలేదు. సీఎం రేవంత్ రెడ్డి సంఘటన స్థలానికి వచ్చారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ లోకి వెళ్లి సహాయక చర్యలు కొనసాగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం టన్నెల్ వద్ద అధికారులతో సమావేశం అయ్యారు. సహాయక చర్యలపై సమీక్ష చేపట్టారు. గత 9 రోజులుగా సహాయక చర్యలు జరుగుతున్న తీరును అధికారులు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మృతదేహాలు బయటికి తీసుకువచ్చే వరకు పనులు ఆపొద్దని సూచించారు. రెస్క్యూ టీమ్ లకు అధికారులు అన్ని విధాలుగా సహకరించాలని నిర్దేశించారు. కాగా, ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ అధికారులు కూడా ఈ సమీక్షలో పాల్గొన్నారు.

ఏదో ఒకటి చేయాలని మోదీ అనుకున్నా... కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు: రేవంత్ రెడ్డి

వనపర్తిలో నేడు ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన



కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఏదో ఒకటి చేయాలని కోరుకుంటున్నా, కిషన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణలో అధికార పీఠం నుంచి తన రహస్య మిత్రుడు దిగిపోయాడని కిషన్ రెడ్డి బాధపడుతున్నారని విమర్శించారు. వరంగల్ ఎయిర్ పోర్టు ఇచ్చింది ప్రధాని మోదీ... కానీ ఎయిర్ పోర్టును తానే తెచ్చానని కిషన్ రెడ్డి చెప్పుకుంటున్నాడని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. “మరి మెట్రో రాలేదు, మూసీ ప్రక్షాళనకు నిధులు రాలేదు... వీటిని ఆపింది ఎవరు? ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం తన వల్లే మంజూరు అయిందని కిషన్ రెడ్డి చెప్పుకుంటున్నారు... మరి దక్షిణభాగం ఎవరి వల్ల ఆగిపోయింది? పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 60 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా... పదేళ్ల నుంచి పెండింగ్ లో ఉంది... దీన్ని ఆపింది ఎవరు? ఏదైనా ప్రాజెక్టు వస్తేనేమో తన ఖాతాలో వేసుకుంటారు... రాకపోతే రేవంత్ రెడ్డి వైఫల్యం అంటారు. తన కంటే చిన్నోడు సీఎం అయ్యాడని కిషన్ రెడ్డికి కడుపుమంట” అంటూ రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు.

మహిళలకు సీఎం చంద్రబాబు అదిరిపోయే శుభవార్త!

మొదటి పేజి తరువాయి

ట్రైలరింగ్ లో నిష్ణాతుల ఆధ్వర్యంలో 90 రోజులపాటు వారికి శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే ఏపీలో చంద్రబాబు సర్కార్ మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను ఇస్తున్న విషయం తెలిసిందే. ఇక తాజాగా ట్రైలరింగ్ లో కూడా శిక్షణ అందజేసి ఉచితంగా కుట్టు మిషన్లు ఇచ్చి మహిళల జీవనోపాధికి దోహదం చేయనుంది. సమాజాభివృద్ధిలో మహిళలకు కీలకమైన స్థానం ఉందని గుర్తించిన క్రమంలోనే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా చెబుతున్నారు.

మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు

రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సామాజిక వర్గానికి చెందిన 1,02,832 మంది మహిళలకు కుట్టుమిషన్లను అందజేయాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం 255 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయబోతోంది. బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా 46,044 మందికి, ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గానికి చెందిన 45,772 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా 11,016 మందికి కుట్టు మిషన్లను



ఇవ్వనుంది.

చివరిదశకు లబ్ధిదారుల ఎంపిక

ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కూడా చివరి దశకు చేరుకుంది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేవలం ట్రైలరింగ్ శిక్షణ మాత్రమే కాకుండా ఈవెంట్ మేనేజ్మెంట్ నిర్వహణ యూనిట్ల ఏర్పాటులోనూ మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారు జనరిక్ మెడికల్ షాపులను ఏర్పాటు చేయడం డెయిరీ, గొర్రెల యూనిట్లను ఏర్పాటు చేయడంలోనూ మహిళా లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకం: మంత్రి సవిత

ఇక ఇదే విషయాన్ని ఏపీ మహిళా మంత్రి సవిత పేర్కొన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకమని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అని ఆమె అభిప్రాయ పడ్డారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మహిళలకు ట్రైలరింగ్ శిక్షణ ఇచ్చి, కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత కోరారు.

బాబు దగ్గరకే దగ్గుబాటి...


మొదటి పేజి తరువాయి

తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ పెట్టినపుడు పెద్దల్లుడు దగ్గుబాటి ఆయన వెంటే ఉన్నారు. రాజకీయాల్లో ఎవరేమిటి అన్నది కాలం నిర్ణయిస్తుంది. కానీ ఎవరు ఎలా ఎదగాలి అన్నది వారి రాజకీయ వ్యూహాలను బట్టే ఉంటుంది. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ పెట్టినపుడు పెద్దల్లుడు దగ్గుబాటి ఆయన వెంటే ఉన్నారు. పార్టీ ఊహల్లో నుంచి ఉన్న నాయకుడు ఆయన. మామ గారికి చేదోడు వాదోడుగా ఉంటూ టీడీపీ 1983లో అధికారంలోకి రావడానికి తన వంతు చేయూతను ఇచ్చిన వారుగా దగ్గుబాటిని చెప్పుకోవాలి. ఆ సమయంలో చంద్రబాబు ఎక్కడ ఉన్నారు అంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా. ఆయన రాజకీయంగా అప్పటికి చాలా అవగాహన ఉన్న వారుగా కనిపిస్తారు. అయితే సొంత మామ పార్టీ పెట్టినపుడు మాత్రం కాంగ్రెస్ ని వీడి రాలేదు. పైగా 1983లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హస్తం గుర్తు మీద పోటీ చేసి టీడీపీ అభ్యర్థి చేతిలో చంద్రగిరిలో ఓటమి పాలు అయ్యారు. కట్ చేస్తే ఓటమి తరువాత బాబు టీడీపీలోకి వచ్చారు. అలా మామ దగ్గర మంచి ప్రాపకమే సంపాదించారు. టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ సీఎం గా 1983 నుంచి 1989 దాకా పనిచేసిన కాలంలో పార్టీలో దగ్గుబాటి చంద్రబాబు అని రెండు వర్గాలుగా ఉండేవి. అలా బాబుతో సరిసమానంగా దగ్గుబాటి రాజకీయ హవా చలాయించారు. ఇద్దరు మధ్య గ్యాప్ కూడా చాలా ఉండేదని ప్రచారం సాగింది. అయితే 1995 ఎపిసోడ్ లో మాత్రం ఇద్దరు కలసిపోయారు. ఎన్టీఆర్ ని గద్దె దించే సమయంలో బాబు వైపు వచ్చిన దగ్గుబాటి ఉప ముఖ్యమంత్రిని ఆశించారు. కానీ అది జరగలేదు దాంతో చాలా కొద్ది సమయంలోనే తిరిగి ఎన్టీఆర్ వైపు దగ్గుబాటి వచ్చారు. ఎన్టీఆర్ మరణం తరువాత ఆయన బీజేపీ



కాంగ్రెస్ లలో చేరారు. ఇక 2019లో ఆయన వైసీపీలో చేరి పర్చూరు నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. ఆ మీదట రాజకీయాలను వదిలేశారు. ఈ మొత్తం ఎపిసోడ్ లో చంద్రబాబు టీడీపీకి ముప్పయ్యేళ్ళ అధ్యక్షుడిగా కొనసాగడమే కాకుండా నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు అలా బాబు తనదైన రాజకీయ వ్యూహంతో ముందుకు సాగితే దగ్గుబాటి మాత్రం రాజకీయంగా ఇబ్బంది పడి చివరికి రాజకీయాలే వద్దు అనుకున్నారు. ఇవన్నీ పక్కన పెడితే చంద్రబాబుతో దగ్గుబాటి పాత వైరాలను మరచి చెలిమి చేయడం ప్రారంభించారు. ముందుగా కుటుంబ కార్యక్రమాలలో కలుసుకుని మనసు విప్పి మాట్లాడుకున్న ఈ ఇద్దరూ ఇపుడు మరింత సన్నిహితం అయ్యారు. దగ్గుబాటి బాబు ఇద్దరూ ఇలా కలవడానికి కారణం ఏంటి అంటే దగ్గుబాటి కుమారుడు హితేష్ రాజకీయం కోసమే అని అంటున్నారు. దగ్గుబాటి కుటుంబంలో వారసుడిగా ఆయనను చూడాలని అనుకుంటున్నారు. పురందేశ్వరి బీజేపీలో ఉన్నారు. కానీ ఆమె ఈ టెర్మ్ తరువాత రాజకీయాల నుంచి తప్పుకుంటారు అన్న చర్చ సాగుతోంది. దాంతో కుమారుడి ఉజ్వల రాజకీయ భవిష్యత్తు కోసం వాళ్ళ తాత పెట్టిన పార్టీలో చేర్పించి ఆయనను కూడా ఎమ్మెల్యేగా మంత్రిగా చూడాలని ఉందని అంటున్నారు. దాంతోనే దగ్గుబాటి బాబుకు దగ్గర అయ్యారని అంటున్నారు. తెలుగుదేశంలో ఇపుడు యువతరం ప్రతినిధిగా నారా లోకేష్ ఉన్నారు. ఆయనతో పాటుగా హితేష్ కి కూడా చోటిస్తే ఏపీలో టీడీపీకి మరింత పట్టు దక్కుతుందని అంటున్నారు. చంద్రబాబు కూడా దగ్గుబాటి మీద సదభిప్రాయంతోనే ఉన్నారు. దాంతో 2029 నాటికి టీడీపీ టికెట్ ని హితేష్ కి ఇస్తారా ఆయన పోటీ చేస్తారా అన్నదే చర్చగా ఉంది. మొత్తానికి నారా నందమూరి కుటుంబాలతో పాటు దగ్గుబాటి కుటుంబం కూడా కలిసికట్టుగా ముందుకు సాగితే ఆ రాజకీయాలే వేరు అని అంటున్నారు.

తిరుమల కొండపై వసతి గదుల కేటాయింపులో కొత్త రూల్... గమనించారా?



అమరావతి,: తిరుమల కొండపై వీఐపీలకు వసతి గదుల కేటాయింపు విధానంలో టీటీడీ కొత్త రూల్ తీసుకువచ్చింది. ఇకపై వీఐపీలు దర్శన టికెట్ తీసుకుని వస్తేనే వారికి తిరుమలలో వసతి గదులు కేటాయించనున్నారు. టీటీడీ ఈ నిర్ణయం తీసుకోవడానికి గట్టి కారణమే ఉంది. తిరుమల కొండపైకి వచ్చే యాత్రికులకు వసతి కల్పించేందుకు టీటీడీ 7,500 గదులను అందుబాటులో ఉంచింది. వీటిలో 3,500 గదులను సామాన్య భక్తులకు కేటాయిస్తారు. అడ్వాన్స్ బుకింగ్ కింద 1,580 గదులు, టీటీడీకి విరాళాలు ఇచ్చే భక్తులకోసం 400 గదులు, ఆన్ అరైవల్ కింద మరో 450 గదులు కేటాయిస్తున్నారు. మిగిలిన గదులను కరెంట్ బుకింగ్ విధానంలో వీఐపీల కోసం కేటాయిస్తున్నారు. అయితే, వీఐపీలకు కేటాయించే ఈ గదులను దళారీలు ఆధార్ కార్డుల ద్వారా పొంది, వారి అధీనంలో ఉంచుకునేవారు. ఈ గదులను రెండ్రోజుల పాటు ఉపయోగించుకునే వీలుండడంతో... రోజుకు ఒక భక్తుడికి చొప్పున, లేకపోతే ఇద్దరు ముగ్గురు భక్తులకు కలిపి ఈ గదులను అద్దెకు ఇస్తూ దళారీలు పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారు. దాంతో దళారీ వ్యవస్థకు చెక్ పెట్టేందుకు టీటీడీ తాజా నిబంధన తీసుకువచ్చింది. ఇకపై దర్శన టికెట్ ఉన్న వీ

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వములు నమోదు



పెదకాకాని (జనం రిపోర్టర్) : ఈ కార్యక్రమమునకు గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతాంగానికి గిట్టుబాటు ధరలు లభించడం లేదని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను నామ మాత్రమేనా అమలు చేయడం లేదని ప్రసాద్ విమర్శించారు దేశవ్యాప్తంగా రైతాంగం సుమారుగా 600 కాలకు పైగా పంటలు పండిస్తున్న కేంద్ర ప్రభుత్వం మాత్రం మద్దతు ధరలు ప్రకటించేది కేవలం 24 పంటలకు మాత్రమేనన్నారు వాటిలో అయిదారు రకాలకు మాత్రమే పంట ఉత్పత్తులను ప్రభుత్వాలు కొనుగోలు చేస్తున్నాయన్నారు ఫలితంగా రైతాంగానికి మద్దతు ధరలు అందక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు గిట్టుబాటు ధరలు లభించక ప్రతి సంవత్సరం రైతులు 3 లక్షల కోట్ల రూపాయలు నష్టపోతున్నారన్నారు అందువల్ల రైతు సంఘాలు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కోసం ఆందోళన సాగిస్తున్నాయన్నారు రాష్ట్రంలో పండే మిర్చి పంటకు గుంటూరు కేంద్రంగా బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి మిర్చి బోర్డు ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాలన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చికి మద్దతు ధర పేరుతో 11780 రూపాయలు నిర్ణయించి అంత కంటే తక్కువ ధర రైతాంగానికి లభిస్తే బోనసుగా అందించడం జరుగుతుందని అయితే ప్రస్తుతం మార్కెట్లో మిర్చి ధరలు మోడల్ ధర 14 వేల నుండి 15 వేల వరకు లభిస్తుందని ఈ దశలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన ధర ఏమాత్రం సరైనది కాదన్నారు ప్రభుత్వాలు పునర్ ఆలోచన చేసి మోడల్ ధర 18 వేలకు తక్కువ లేకుండా నిర్ణయించి కొనుగోళ్లు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు, ఇటీవల జరిగిన భారీ వర్షాల వల్ల గుంటూరు ఛానల్ అనేక చోట్ల గండ్లు బడి రైతాంగం నష్టపోయారన్నారు ప్రభుత్వం గుంటూరు ఛానల్ పొడిగించడం తోపాటు గండ్లను పూడ్చేందుకు కాలువ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో కౌలు కవులు రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి పివి జగన్నాథం కార్మిక సంఘ నాయకులు పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) వ్యవసాయ కార్మిక సంఘం షేక్ బాజిత్ గుమ్మా రాధా కొల్లికొండ రాధా కొండమడుగుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

బోర్డు పేరే లేని పశువుల ఆసుపత్రి






శింగనమల నియోజకవర్గం/ నార్పల మండలం (జనం రిపోర్టర్) : ఆ ఊరు చూస్తే పేరుకేమో మేజర్ గ్రామపంచాయతీ, చుట్టుప్రక్కల 17 రెవెన్యూ పంచాయతీలు కలిస్తేనే మేజర్ పంచాయతీగా పేరొందిన నార్పల లో ఉన్న పశువుల ఆసుపత్రి కి బోర్డు పేరు లేకపోవడం గమనార్హం. ఎవరైనా కొత్తవారు పశువుల ఆరోగ్యరీత్యా చూపించడానికి పశువుల ఆసుపత్రికి వస్తే అక్కడ పశువుల ఆసుపత్రి అని బోర్డు లేకపోవడం వలన కొత్తవారు ఆందోళన చెందుతున్నారు. గతంలో పలుమార్లు పశు వైద్యాధికారికి బోర్డు లేదని పాత్రికేయులు తెలిపినా కూడా పశు వైద్యాధికారి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. కనీసం ఇప్పటికైనా నార్పల లో పశు వైద్యశాల ఉందని అందరికీ తెలిసేలా బోర్డుని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మక్తల్ ఎమ్మెల్యే వ్యవహార శైలి పైన విరుచుకుపడ్డ బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి నర్వ (జనం రిపోర్టర్) : మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి నిరంకుశ వైఖరికి నిరసనగా నర్వ మండలకేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తా దగ్గర ఆదివారం ధర్నా చేపట్టారు . ఎమ్మెల్యే మీద వచ్చిన అవినీతి కథనానికి మా బీజేపీ పార్టీ కార్యకర్తలకి ఎలాంటి సంబంధం లేదని డాక్టర్ శ్రీ బాబాసాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం పాత్రికేయ మిత్రుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డ్ బీజేపీ నాయకులు మాట్లాడుతూగత 20 రోజులుగా మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి సంవత్సర కాలంపైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విసుగు చెంది ఎమ్మెల్యే పాలన మీద నాలుగు పేజీల కథనం రాసి సోషల్ మీడియా ద్వారా బహిర్గతం చేసినారు.ఇట్టి విషయాన్ని ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, ప్రింట్ మీడియా ద్వారా 15 రోజుల క్రితమే సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన విషయం జగమెరిగిన సత్యం కాదంటారా అని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు.ఎమ్మెల్యే గారికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉంటే మీ యొక్క అవినీతిని బయటపెట్టిన మీ సొంత పార్టీ కార్య కర్తలని వదిలేసి, మీ వ్యవహారాన్ని బహిర్గతం చేసిన ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా వాళ్ళని అడగకుండా ఇన్ని రోజుల వరకు ఎందుకు పట్టించుకోలేదు.సోషల్ మీడియాలో వచ్చిన పేపర్లని మా బీజేపీ కార్యకర్త రెండురోజులక్రితం గ్రూప్ లో పెట్టిండు అని మీ ఏమ్మెల్యే పవర్ని ఉపయోగించి నర్వ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి కేసులు పెట్టించే నీచ సంస్కృతికి తెర తీసావు.ఇలాగే సంస్కృతి కొనసాగిస్తే ఊరుకునేది లేదని, తగిన గుణపాఠం చెబుతామని ఈసందర్భముగా హెచ్చరించిన బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి.మీ ఎన్నికలముందు మీరు ఇచ్చిన గ్యారంటీలను, హామీలను తుంగలో తొక్కి, ప్రతిపక్షమే లేకుండా చేస్తా అని, నన్నెవరూ ఏమీ చేయరని విర్రవీగుతున్న మీకు మక్తల్ నియోజక వర్గ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి ఎదురు చూస్తున్నారని గుర్తు చేస్తూ, బీజేపీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని మనకు ఎంపీ డికే.అరుణమ్మ బీజేపీ అధిష్టానం అండదండలున్నంత వరకు ఇట్లాంటి ఎమ్మెల్యేల పప్పులుడకవని ధైర్యం చెప్పిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బ్లంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.ఇట్టి కార్యక్రమం లో నర్వ మండల బీజేపీ అధ్యక్షుడు టి అజిత్ సింహ రెడ్డి,ఆత్మకూరు మండలాధ్యక్షుడు అశోక్ భూపాల్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనోహర్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవికుమార్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఆంజనేయులు ముదిరాజ్, అప్పంపల్లి మాజీ సర్పంచ్ సంజన్నగారి వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి లక్ష్మికాంత్,విజయ్ రామ్, రాంపురం నాగేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,యాది రెడ్డి, సతీష్,కురుమూర్తి, రాజేష్, భూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏబీవీపీ నాయకుల అరెస్టు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం వనపర్తి జిల్లా పర్యటనలో భాగంగా అమరచింత పోలీసులు ముందస్తుగా ఏపీ నాయకులు గ్రూపులోకి తీసుకున్నారు.అక్రమ అరెస్టులకు భయపడేది లేదు అని అమరచింత నగర కార్యదర్శి రాజేష్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అమరచింత శాఖ ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టు ఖండించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ టౌన్ సెక్రెటరీ రాజేష్ , ఉదయ్ గౌడ్, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ముఖం పెట్టుకుని వనపర్తి వస్తున్నారు? ఎన్నికల ముందు విద్యార్థులకు అద్భుతమైన భవిష్యత్తు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించడం తీవ్ర అవహేళన" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టును నిరసిస్తూ పోలీస్ స్టేషన్ లో నిరసన తెలిపారు.

అక్రమ అరెస్టులను ఖండించండి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : రేవంత్ రెడ్డి ఆదివారం వనపర్తి జిల్లా పర్యటన నేపథ్యంలో పిడిఎస్యు టియుసిఐ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా 8వేల కోట్లకు పైగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు పెండింగ్ లో ఉన్నాయి, ఫీజు రియంబర్స్మెంట్ పథకం మీదనే ఆధారపడి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్నారని, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ లు పూర్తయిన వారి సర్టిఫికెట్లు తీసుకోలేకపోతున్నారని, రియంబర్స్మెంట్ నిధులు చెల్లించకపోతే ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని లేనిచో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అదేవిధంగా వచ్చే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగ అభివృద్ధికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని, డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సి రాజు, పి డి ఎస్ యు నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి

తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కోశాధికారి బి వెంకటేష్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : అమరచింత మండలంలోని పాము రెడ్డి పల్లి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం ఆదివారం ఏఐకేఎస్ నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కోశాధికారి వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని రైతుల కొనే ఎరువుల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక భారాలు మోపుతున్నాయని వారు అన్నారు. రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధరను కల్పించి మార్కెట్లో స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో దళారులు రైతులను మోసం చేసే వ్యవస్థ స్వతంత్రం వచ్చి 70 ఏళ్ల పైచిలుకు కావస్తున్న పోవడం లేదని దానికి రూపుమాపి రైతులకు న్యాయబద్ధమైన ధరను కల్పించి పండించిన పంటను ఎండ తీవ్రత వల్ల ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని మిర్చి రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను ఇవ్వాలని కోరారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోహన్ రాజు శంకర్ నాగరాజు చంద్రయుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

7మంది కిట్స్ వరంగల్ విద్యార్థులు బహుళజాతి కంపెనీ టి ఈ కె సిస్టమ్స్ గ్లోబల్ సర్వీసెస్ లో 6.0 లక్షల ప్యాకేజీ తో ఎంపిక



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, వరంగల్ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ సెమినార్ హాల్ లో టి ఈ కె సిస్టమ్స్ గ్లోబల్ సర్వీసెస్ కిట్స్ ప్రాంగణ నియామకాల నిర్వహణరాబోయే రోజుల్లో కిట్స్ ప్రాంగణ నియామకాల నిర్వహణకు సాంకేతిక ప్రపంచ దిగ్గజ యమ్.యన్.సి. కంపెనీలు సంసిద్ధత వ్యక్తం, కోశాధికారి పి. నారాయణ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు హైలైట్ చేశారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక క్యాంపస్ డ్రైవ్‌లో బి.టెక్. చివరి సంవత్సరం చదువుతున్న 07 మంది విద్యార్థినీ విద్యార్థులు బహుళజాతి కంపెనీ టేక్ సిస్టమ్స్ గ్లోబల్ సర్వీసెస్ లో, సంవత్సరానికి 6.0 లక్షల ప్యాకేజీ శ్రేణితో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారు అని సగర్వంగా తెలిపారు.టి ఈ కె సిస్టమ్స్ గ్లోబల్ సర్వీసెస్ టీజీస్‌అనేది వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి సాంకేతికతను ఉపయోగించడంలో సహాయపడే సాంకేతిక సేవలు మరియు కన్సల్టింగ్ సంస్థ అని, ఇది టాప్ మల్టీనేషనల్ ఐటీ ప్రొఫెషనల్ సర్వీసెస్ కంపెనీ అని .ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.. విద్యార్థులు ఎల్లవేళలా తమ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నెమరు వేసుకుంటూ ఉద్యోగ సముపార్జన లో నిమగ్నము కావాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి కోరారుకిట్స్ కళాశాల యాజమాన్యం సభ్యులు, ఫార్మర్ రాజ్యసభ మాజీ యం.పి, కిట్స్ వరంగల్, చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వి. సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, డీన్ ట్రైనింగ్ ప్లేస్ మెంట్స్ ప్రొఫెసర్ వై. పురందర్, టి.పి.ఓ. డా. టి. చంద్రబాయి, కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ ఇ. కిరణ్ కుమార్, వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు మరియుఫిసికల్ సైన్సెస్ విభాగపు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పిఆర్ఓ, డా.డి. ప్రభాకరా చారి, ఆఫ్టిట్యూడ్ ట్రైనర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్లు, జి. ధనుష్, డి శరత్, పి. సింధూర, పి.అరుణ కుమారి వివిధ విభాగాల హెడ్‌లు, అందరు డీన్‌లు,పలువురు బోధన, బోధనేతర సిబ్బంది ఎంపికైన 7 విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

సంస్కృత కార్యక్రమాల ద్వారా పిల్లలు జ్ఞానంలో అభివృద్ధి చెందుతారు

ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి







(జనం రిపోర్టర్) : మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల సంస్థలో భాగమైన ఖిలా వరంగల్ పాఠశాల యందు వార్షికోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రిన్సిపల్ వై.మనోహర్ రెడ్డి, మాట్లాడుతూ పాఠశాలలో జరుగుతున్న విద్యాబోధన గురించి, విద్యార్థుల యొక్క ప్రతిభను, వారి క్రమశిక్షణ , పాఠశాలలో సంవత్సరం మొత్తం జరిగిన వివిధ కార్యక్రమాలను గురించి వివరించి , చదువు యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా సమన్వయ అధికారి యం.సరిత ,శాయంపేట యం జె పీ ప్రిన్సిపల్ విజయ జ్యోతి , ఐనవోలు యం.జె.పి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత , ఉర్స్ గుట్ట యం.జె.పి పాఠశాల ప్రిన్సిపల్ అంజి రెడ్డి , మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలల పూర్వ విద్యార్థి డాక్టర్ మాలోత్ సర్దార్, హాజరయ్యారు. వారి అమూల్యమైనటువంటి విషయాలను విద్యార్థులకు తెలియజేస్తూ, మన యం.జె.పి గురుకుల పాఠశాలలో విద్యార్థులు చదివినట్లయితే కేవలం చదివే కాకుండా విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి చెందుతారని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించగలరని పాఠశాలకు హాజరైన తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఎంతో సంతోషంతో అనేక నృత్య ప్రదర్శనలు, నాటకాలు, పాటలు వంటి సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటీపీ సురేందర్,డిప్యూటీ వార్డెన్ రమణారెడ్డి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు

హుజురాబాద్ బి ఆర్ ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అంజాదుల్ల ఖాన్



కరీంనగర్, (జనం రిపోర్టర్) : రంజాన్ మాసం ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే నెల అని ఇది త్యాగం, ప్రార్థన, క్షమాభిక్ష, పరస్పర ప్రేమను పెంపొందించే గొప్ప సమయం.ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఉపవాసాలు (రోజాలు) పాటిస్తూ, ప్రార్థనలు చేస్తూ, తమ ఆత్మీయ సాధనను మరింతగా బలోపేతం చేసుకునేదని హుజురాబాద్, బి ఆర్ ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అంజాదుల్ల ఖాన్ పేర్కొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

రంజాన్ యొక్క విశిష్టత

ఈ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించినట్లు ముస్లిం విశ్వాసం. అందుకే ఇది భక్తి, పుణ్యం,అల్లాహ్‌కు సమీపించుకునే అదృష్టమైన సమయంగా పరిగణించబడుతుంది. రంజాన్‌లో ముస్లింలు ఉదయం సహర్ (ఉపవాసం ప్రారంభం) నుంచి సాయంత్రం ఇఫ్తార్ (ఉపవాస విరామం) వరకు ఆహారం, నీరు తీసుకోకుండా ఉపవాసం పాటిస్తారు. అలాగే, తమ ఆలోచనలు స్వచ్ఛంగా ఉంచుకుంటూ, మంచి పనులు చేయడంపై దృష్టి పెడతారని అన్నారు..

ఉపవాసం మహత్యం

రోజా అనేది కేవలం శారీరక ఉపవాసం మాత్రమే కాదు, అది మనస్సును పవిత్రం చేసుకోవడానికి, సహనాన్ని పెంచుకోవడానికి,మానవత్వాన్ని ప్రదర్శించడానికి ఒక గొప్ప సాధనంగా మారుతుంది. ఇది ఓర్పు, క్షమాభిక్ష,మానవతా విలువలను బలపరచే పవిత్ర ఆచారం వారు వివరించారు..

రంజాన్‌లో సేవా కార్యక్రమాలు

ఈ నెలలో ముస్లింలు జకాత్ (దానం) అందిస్తూ, పేదలకు సహాయం చేయడానికి ముందుకొస్తారు. సామాజిక సేవలు, భిక్షాదానం, ఇతరుల పట్ల సానుభూతితో వ్యవహరించడం ఈ నెలలో మరింత ప్రాముఖ్యత పొందుతుందని పేర్కొన్నారు.ఈ పవిత్రమైన రంజాన్ మాసం ప్రతి ఒక్కరికీ ఆనందం, శాంతి,పుణ్యం కలిగించాలి. ముస్లిం సోదరులు,సోదరీమణులకు రంజాన్ ముబారక్! అల్లాహ్ మీ ప్రార్థనలను ఆలకించి, మీ కుటుంబాలకు ఆరోగ్యం, సుఖసంతోషాలు కలిగించాలి ఆకాంక్షించారు.

ఇసుక రీతులపై ఆకస్మికతనికి



రేపల్లె (జనం రిపోర్టర్) : రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి వారి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 10:30 గంటలకుకొల్లూరు మండలం గాజులలంక ఇసుక రీచ్‌లో అకస్మిక తనిఖీ నిర్వహించారు ఇందులో భాగంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు కేవలం అనుమతించిన సమయాల్లోనే జరగాలి మరియు యంత్రాల సహాయంతో తవ్వకాలు జరపరాదు. అనుమతించబడిన సమయం ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు మాత్రమే, దీనికి మించిన సమయంలో తవ్వకాలు పూర్తిగా నిషేధించబడతాయి.అదనంగా, రాత్రి 7:00 గంటల నుండి ఉదయం 7:00 గంటల వరకు రెవెన్యూ మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో చెక్‌పోస్టులు నిర్వహించాలని అధికారులకు ఆదేశారీ చేయడం అయినది,ఈ తనిఖీ కార్యక్రమంలో కొల్లూరు ఎమ్మార్వో గారు, వారి సిబ్బంది, సర్కిల్ ఇన్స్పెక్టర్ (వేమూరు), ఎస్సై (కొల్లూరు) మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ మల్లేశ్వర స్వామివారి దేవస్థానము లైసెన్సుల కొరకు బహిరంగ వేలం పాటలు



పెదకాకాని (జనం రిపోర్టర్) : మార్చి 11వ తేదీన ఇ-టెండరు, సీల్డ్‌టెండరు కమ్ బహిరంగ వేలము పాటలుశ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం, పెదకాకానికి సంబంధించి 2025-2026 మరియు 2026-2027 ఆర్థిక సంవత్సరములకు వివిధ లైసెన్సు హక్కులకు ది.17.02.2025 సోమవారము వాయిదా పడిన ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు తిరిగి 11.03.2025 మంగళవారము ఆలయ ప్రాంగణములో దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించుట జరుగునని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. సదరు పాటలకు సంబంధించిన లైసెన్సు హక్కుల షెడ్యూల్స్‌ను ది.08.03.2025 శనివారము నుండి 10.03.2025 సోమవారము వరకు కార్యాలయ పనివేళల ఉదయం గం. 9.00 నుండి సాయంత్రం గం.6.00 వరకు పొందవచ్చునని, ది.11.03.2025 మంగళవారము ఉదయం గం.10.00 లోపు టెండరు షెడ్యూల్స్‌ను కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు షరతు నిబంధనలకు లోబడి దాఖలు చేయు ఆవకాశం కలదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.సం/-గోగినేనిలీలాకుమార్ ఉపకమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

వ్యవసాయపనులకు ఉపాధీహమీపనులు అనుసంధానముచేయండిడి.చిన్నప్పయాదవ్



సింగనమల (జనం రిపోర్టర్) : సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులుసిపిఐ గ్రామ నూతన కమిటీ మహాసభల సందర్భంగా సింగనమల మండలంలోని జూలా కాలువ' పి.జలాల పురం గ్రామాల యందు నూతన కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుడి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,ఉపాదిహమి పథకం పనులు వ్యవసాయానికి అనుసంధానంగా ఉండే పనులు కల్పించాలని సమావేశాలలో కూలీలు, రైతులు ,సమావేశ దృష్టికి తీసుకురావడం జరిగినది ఉపాధి పథకంలో అనేకమైన పనులు కల్పించడం జరుగుతున్నది కానీ వాటన్నింటిని రైతులకు ఉపయోగం పడే పనులు కల్పిస్తే కూలీల కలుపులు, సేద్యపుకు ఖర్చులుపం టలనూర్చిడి తదితర ఖర్చులు కలిసి వస్తే రైతులకు కాస్త ఉపశమనము కలిగించే



దానికి అవకాశం ఉంటుంది రైతులశ్రమకు తోడ్పాటుఅందించేఅవకాశముఉంటుందిఅందుకోసం అనేక సందర్భాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఉపాధిహమీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేయడం జరిగినది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐద్వారా డిమాండ్ చేస్తున్నాం.జూలా కాలువబీ సిపిఐ నూతన గ్రామ కమిటీ కార్యదర్శిగా రామాంజనేయులు ,సహాయ కార్యదర్శి ఆధెన్న,9 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. పి .జలాలపురంబీ సిపిఐ నూతన గ్రామ కమిటీ శాఖ కార్యదర్శిగా బాలిరెడ్డి, సహాయ కార్యదర్శిగా లింగారెడ్డి, 11 మంది గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు ,సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి ,మరియు, శివయ్య, రామకృష్ణ ,నాగన్న, రాజప్ప లక్ష్మీనారాయణ, నారప్ప, శంకర, వెంకటేశ్వరమ్మ ,తదితరులు పాల్గొన్నారు

ఉద్యమ వీరుడు మహేందర్ రెడ్డికి ఘన నివాళులు

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి..!!

- రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్..!!

మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంతన్నోళ్ల దయాకర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్) : తెలంగాణ ఉద్యమంలో మహేందర్ రెడ్డి పాత్ర మరలేనిదని రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. మహేందర్ రెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా.. శుభప్రద్ పటేల్ తో పాటు నవాబు పేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంతన్నోళ్ల దయాకర్ రెడ్డి..



మహేందర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులందరికీ 250గజాల ఇంటి స్థలం,ఉద్యమకారులను స్వతంత్ర సమయోధులుగా గుర్తించాలన్నారు. అదేవిదంగా ఉద్యమకారులను పరిగణలోకి తీసుకొని వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 20 శాతం వాటా అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించకుండా ఉద్యమాన్ని ఎంతో శ్రమకోర్చి కష్టనష్టాలు భరించి, తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి ,కోశాధికారి మాణిక్య రెడ్డి, రైతుసంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి, మల్లేశం, జైపాల్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, నాగేష్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఉద్యమకారులు తిమ్మని శంకర్ , ప్రభాకర్ రెడ్డి కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు మాణిక్ రెడ్డి, చంద్రారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు... పాల్గొన్న చేవెళ్ల కాంసెన్సీ ఇన్చార్జిపామేనా భీమ్ భరత్..!!

నవాబుపేట్ మండల యూత్ కాంగ్రెస్అధ్యక్షులు తలారి శేఖర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్) : చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామేనా భీం భారత్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ అనేది వెన్నుముక లాంటిదని అన్నారు.ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి,మాజీ వైస్ ఎంపిపి బంధయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి,కొండల్ యాదవ్,మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల,రాష్ట్ర యువజన నాయకులు గణపురం ప్రసాద్ కుమార్,శబరి నాథ్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్,ప్రభాకర్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,మాజీ సర్పంచులు వడ్డె రాములు,పెంటయ్య,ఎంపిటిసిలు తలారి యాదయ్య,ఏక్నాథ్,బిసి సెల్ ప్రెసిడెంట్ శ్రీధర్,ఉప సర్పంచ్ సంగారెడ్డి,సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, లక్ష్మణ్, సంగమేష్,రాములు, బేగారీప్రసాద్, సాయి కుమార్,మహేందర్ రెడ్డి, కడిచర్ల మల్కయ్య,ఆనందం, నాగిరెడ్డిపల్లివెంకట్, బుజంగం,ఆద్నన్, పాండురంగ రెడ్డి,బందయ్య గౌడ్,తలారి రాజు,శ్యామ్, బాలరాజ్,శేఖర్,బందయ్య, చించల్పేట్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బేగారీ వెంకటయ్య, అత్తాపూర్. యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



గుడిబండ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం



గుడిబండ (జనం రిపోర్టర్) : మండల కేంద్రము ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సాయికృష్ణ వారి తండ్రి స్వర్గీయ శ్రీ వీరనారాయణ పేరు మీద ఉచిత వైద్య శిబిరం ఆదివారం జవనడుకు, మోపురుగుండ్లు,గుడిబండ గ్రామాలలో నిర్వహించారు గ్రామీణ ప్రాంత వృద్దులు,పేద ప్రజలకు వారి ఇల్లు వద్దకే వెళ్లి వైద్యం అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన,సిస్టర్ మోక్షిత, శ్రీరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ వారి తండ్రి చివరి కోరిక మేరకు శ్రీ వీర చారిటబుల్ సర్వీసెస్ తరుపున మారుమూల గ్రామాల్లో ప్రతి నెలా వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు

చిరంజీవి అవ్యాన్ష్ విరాజ్ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం ఆదర్శనీయమైన కార్యక్రమం



పొదిలి (జనం రిపోర్టర్) : హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ రామారావు గారు %డ% శ్రీమతి నందిత గారు దంపతుల మనవడు చిరంజీవి అవ్యాన్ష్ విరాజ్ పుట్టినరోజు సందర్భంగా మంచి ఉద్దేశంతో ఓ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. తమ మనవడి జన్మదినాన్ని మరింత అర్థవంతంగా మార్చాలనే సంకల్పంతో, నలుగురు నిరుపేదలకు భోజనం అందించాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమాన్ని తండ్రి క్రిష్ణ పతి గారు, తల్లి అర్చన పతి గారు, సోదరి ఆద్య మరియు కుటుంబ సభ్యులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. సేవాభావంతో, సమాజానికి కొంతవరకు మేలు చేయాలనే తలంపుతో, హోప్స్ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సహాయంతో ఈ భోజన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.భోజన పంపిణీ నిరుపేదల ముఖాల్లో చిరునవ్వుఈ కార్యక్రమంలో భాగంగా, పొదిలి కాలేజ్ రోడ్ లోని శ్రీపతి నగర్ ప్రాంతంలో తిరుగుతున్న నిరుపేదలకు భోజనం పంపిణీ చేయడం జరిగింది. సామాజిక బాధ్యతగా, తన సంతోషాన్ని ఇతరులతో పంచుకోవాలనే ఆలోచనతో చిరంజీవి అవ్యాన్ష్ విరాజ్ కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇది నిజంగా ప్రేరణ కలిగించే కార్యక్రమం.సేవా కార్యక్రమంలో ప్రముఖుల పాత్ర ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు గారు, హోప్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఆంజనేయులు, రాధ తదితరులు పాల్గొన్నారు. వారు తమ సహాయంతో, నిస్వార్థ సేవా స్ఫూర్తితో భోజన పంపిణీని విజయవంతంగా నిర్వహించారు.

నియోజకవర్గంలో వైకాపా పలు విభాగాలకు అధ్యక్షులు నియామకం సింగిరెడ్డి రామకృష్ణ



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పలు విభాగాలకు అధ్యక్షులుగా నియమించినట్లు రాజవొమ్మంగి మండల వైకాపా అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ మీడియాకు వెల్లడించారు అందులో భాగంగా రాజవొమ్మంగి మండలానికి చెందిన కొమరాపురం వాస్తవ్యులు వాణిజ్య విభాగం నకు ఆద్య రమేష్, పంచాయతీ రాజ్ విభాగం నకు కనిగిరి దుర్గా ప్రసాద్ నియమితులైయ్యారని ఆదివారం ఆయన తెలిపారు ఈ సందర్భంగా నియమితులైన సభ్యులు మాట్లాడుతూ ఈ పదవులపై హర్షం వ్యక్తంచేశారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి లకు ధన్యవాదాలు తెలియజేశారు



బాధితునికి హార్దిక సహాయం చేసిన డాక్టర్ ఈ ఊరి గణేష్



నగరం మండలం(జనం రిపోర్టర్) : సజ్జవారిపాలెం గ్రామంలో సనివరం రాత్రి షేక్ ఖాజావలి పొలంలో ఉన్న వరికుప్ప కాలిపోవడం తెలుసుకుని ఘటనా స్థలానికి వెళ్లి ఆ కుటుంబానికి తన వంతు ఆర్థికసాయం చేసి వారికి ఎప్పుడు పార్టీ అండగా ఉంటుంది అని భరోసా కల్పించిన రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డా" ఈవూరు గణేష్ ఈ కార్యక్రమంలో భాగంగా నగరం మండలం కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ గారు, బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి నిజాంపట్నం కోటేశ్వరరావు , బాపట్ల జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షులు మరియు సజ్జవారిపాలెం సర్పంచ్ డాక్టర్ తోకల రాజా , చెరుకుపల్లి మండల కన్వీనర్ దిండి వెంకటరామిరెడ్డి రేపల్లె నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు శొంఠి సురేష్, చేనేత విభాగం అధ్యక్షులు కందుల సురేష్ నగరం ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వరరావు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.జై జగన్... జై గణేష్.....డా" ఈవూరు గణేష్ గారి నాయకత్వం వర్ధిలాలి ?

ఘనంగా పురవీధుల్లో శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి ఉత్సవమూర్తులు ఊరేగింపు



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శివాలయం కొండపై కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి విశిష్టతలో భాగంగా ఆదివారం ఊరేగింపు నిర్వహించారు ఉత్సవాల్లో భాగంగా స్థానిక సర్పంచ్ రమణి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన గ్రామ పురవీధుల్లో ఉత్సవ మూర్తులను బాజా భజంత్రీలు మంగళ వాయిద్యాలతో ఊరేగించారు ఈ ఊరేగింపులో స్థానిక భక్తులు స్వామివారిని అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకొన్నారు స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పెద్దిరాజు,అద్దేపల్లి చిన్నారావు,పెదిరెడ్ల సత్యనారాయణ,జెట్టి మధు శేఖర్మ,మరిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

బి.ఆర్ అంబేద్కర్ కి జ్ఞానమాల కార్యక్రమం భారత రాజ్యాంగం రూపొందించి 75 వసంతాలు పూర్తి.... మహనీయునికి పూలమాలలు వేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని ఏర్పాటు....

రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం:మార్చ్ 02. బి.ఆర్ అంబేద్కర్ కి జ్ఞానమాల కార్యక్రమం భారత రాజ్యాంగం రూపొందించి 75 వసంతాలు పూర్తి.... చేసుకున్న సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకుంటూ, మహనీయుల పందుగను గత రెండు నెలల కాలంగా జరుపుకోవడం జరుగుతుంది. అందులో భాగంగానే నేడు ఎఫ్ సి ఐ ఎక్స్ రోడ్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వివిధ బహుజన సంఘాల నాయకులు, అంబేద్కర్ భావజాలం కలిగిన వివిధ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ యువజన సంఘం నాయకులు తరలిరావడం జరిగింది. అంబేద్కర్ కి ఘనంగా పూల మాల వేసి సత్కరించుకోవడం జరిగింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా బోధించు సమీకరించు పోరాదు అను రాజ్యాంగ పీఠికలోని హక్కుల సాధనకై ప్రతి ఒక్కరు నడుము బిగించి ముందుకు రావాలని, వారి వారి హక్కుల సాధన కోసం శ్రమించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఆలయ ఫౌండేషన్ సీఈఓ రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, సమత సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్, కాంగ్రెస్ పార్టీ 3వ.డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, సానాపూర్ శ్రీనివాస్, చింతల సత్యం,మూడో డివిజన్ మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా కో కన్వీనర్ పగడపల్లి నారాయణ,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సురేష్, రేవల్లి లక్ష్మణ్ రెండవ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం, అధిక సంఖ్యలో బహుజన సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

జిల్లా కలెక్టర్ కార్యాలయం భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ధర్నా జయప్రద చేయండి



మడకశిర (జనం రిపోర్టర్) : మండలంలోని ఆదివారం చౌటుపల్లి గ్రామంలో మడకశిర నియోజకవర్గ కార్యదర్శి ఆర్ జి.పవిత్ర సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఇల్లు లేని పేద ప్రజల దగ్గర నుంచి అర్జీలు స్వీకరించాడు ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య, రైతు సంఘము రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య హాజరై మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను కాలయాపన చేస్తూ సూపర్ 6 లో భాగంగా గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇవ్వాలని అలాగే సుఖీభవ కింద వ్యవసాయానికి సంబందించి నేటికీ ఒక రూపాయి జమకాలేదని విమర్శించారు అంతే కాకుండా రాష్ట్రంలో ప్రతి మహిళలకు ఉచిత బస్సు సంక్రాంతికి అని చెప్పి నేటికీ బస్సులు ఎక్కలేని పరిస్థితిలో వున్నారని తెలిపారు బడికి పంపే ప్రతి మహిళకి ఎంత మంది పిల్లలుంటే వారి అందరికి తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి 15వేలు చొప్పున ఎంతమంది ఉంటే అంత మందికి జమచేస్తామన్న ప్రభుత్వం నేటికీ జమకాలేని పరిస్థితి దాపురించిందన్నారు రాష్ట్రంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ కి నెలకి 1500 రూపాయలు చేయాతనివ్వాల్సిన ప్రభుత్వం వారికి ఒట్టి చేతులు చూపుతుందన్నారు నిరుద్యోగ యువతకి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నెల రూ. 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నా ప్రభుత్వం గాలిలో లెక్కలు వేస్తుందన్నారు వాటిలో భాగంగానే ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణి అంటూ దీపావళి రోజున ప్రత్యేకంగా దీపం పేరుతో విడుదలకు సన్నాహాలు చేసిందే తప్ప వారిలో నిజమైన పేదలకు అందలేదని విమర్శించారు నేటికీ ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది నెలలు అవుతున్నప్పటికి కేంద్ర రాజకీయ నాయకులకు ఊడిగం చేస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి నేటికీ సూన్యమని ప్రభుత్వం ని హెచ్చరిస్తూ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరగబోయే మహా ధర్నాని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో సీపీఐ నాయకులు రామాంజినేయులు, నాగేంద్ర,అక్కమ్మ, పమీల,ధనుంజయ,శివమ్మ, నజరీన్, ముంతాజ్, ముబీనా,దేవీరమ్మ, మెట్టుబండప్ప,వెంకటమ్మ,ముద్దక్క,గౌరమ్మ, శృతి, రత్నమ్మ,నాగజ్యోతి,ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

ఐదో డివిజన్లో రోడ్డు పరిశీలన చేస్తున్న రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు...



రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం:మార్చ్ 02. ఆదివారం రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఐదవ డివిజన్లో డివిజన్ అధ్యక్షులు లచ్చన్న ఆధ్వర్యంలో... గత పాలకుడి నిర్లక్ష్యం వల్ల ఎన్నో



ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈరోజు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఈ ఒక్క డివిజనే కాకుండా 50 డివిజన్లో రోడ్లు డ్రైనేజీ సమస్యల మీద ప్రజలు పడుతున్న ఇబ్బందికి నాంది పలుకుతూ, ఈరోజు రోడ్డు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ పర్యటించి దగ్గర ఉండి రోడ్డు వేయడం జరిగింది. దీనికి గాను ఐదో డివిజన్ ప్రజలందరూ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ బొంతల రాజేష్ కి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

ప్రశాంతంగా ఏకలవ్య పాఠశాలల ఎంట్రెన్స్ టెస్ట్ ఎగ్జామ్



రాజమొమ్మంగి(జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని పలు ఏకలవ్య పాఠశాలలకు 6వ తరగతి ప్రవేశానికి ఎంట్రెన్స్ టెస్ట్ ఎగ్జామ్ ఆదివారం ప్రశాంతంగా జరిగాయి అందులో భాగంగా రాజమొమ్మంగి గురుకుల బాలికలు పాఠశాలలో 6వ తరగతికి ఏకలవ్య ఎంట్రెన్స్ టెస్ట్ ఎగ్జామ్ కు 282 మంది హాజరుకావాల్సి ఉండగా 264 మంది హాజరయ్యారని18 మంది గైర్హాజరయ్యారని ఎంఇఓ టి సూరారెడ్డి,సత్యనారాయణ దొర లు తెలిపారు

రామగుండం కమీషనరేట్ ఘనంగా
మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకలు...

రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రవుగా చిరస్మరణీయుడు శ్రీపాద రావు....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 02. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ. జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరైన రాముండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... కరీంనగర్




ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్ గా పని చేశారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్ గా, సమితి ఉపాధ్యక్షుడిగా,ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు.1983 నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారు. 1999 ఏప్రిల్ 13న. మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేశారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, శాసన సభాదిపతిగా పదవి చేపట్టి పదవికే వన్నె తెచ్చారని అన్నారు. రాష్ట్రానికి ఎనలేని సేవచేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రవుగా పేరుగాంచడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐ లు వామన మూర్తి, శ్రీనివాస్, సంపత్, సిసి హరీష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కామాక్షి సమేత బోళ మల్లేశ్వర స్వామి కళ్యాణం

ముఖ్య అతిథులుగా

రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి



నందలూరు, (జనం రిపోర్టర్) : నందలూరు మండలంలోని చింతకాయలవల్లి గ్రామంలో మహాశివరాత్రి శ్రీ కామాక్షి సమేత భోళమల్లేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం మాజీ సర్పంచ్ మరియు ఆలయ ధర్మకర్త చింతకాయల గంగినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కామాక్షి సమేత బోళ మల్లేశ్వర స్వామి కళ్యాణం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మరియు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, నందలూరు మండల ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం బండలాగుడు పోటీలను యం.పి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ





కార్యక్రమంలో నందలూరు మండల కన్వీనర్ సిద్దవరం గోపి రెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, వాలంటరీ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మేధవుల నియోజకవర్గ అధ్యక్షులు బుశెట్టి రాజశేఖర్ రెడ్డి, పూల పుత్తూరు సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు ఎల్లయ్య, మోదుగుల చంద్ర, ఓర్సు శ్రీను, హర్ష వర్ధన్ రెడ్డి, సుండుపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బాలరామ్ రాజు, రానా ప్రతాప్ రెడ్డి, మధు రాజు, కడప రమణయ్య, నక్కపల్లి రామచంద్ర, సి. శంకర, జయరాం, శివ, రమేష్ మరియు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు....

అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు....
- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం:మార్చ్ 02. సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శి%చి%శి%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-మార్చ్ -2025 నుండి 01-ఏప్రిల్ -2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతీయ న్యాయ సంహిత 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి, నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని, అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-మార్చ్ -2025 నుండి 01-ఏప్రిల్ -2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతీయ న్యాయ సంహిత 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి, నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు...

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఫోన్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-మార్చ్ -2025 ఉదయం 6:00 నుండి 01-ఏప్రిల్ - 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బండ్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి...
పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం: మార్చి 2.మధ్యభారతం, దండకారణ్యం, ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టు, డిఫెన్స్ పోర్స్ నాయకులు రాజేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మధ్యభారత దేశంలోని, దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని ఆవేదన చెందారు. ఈ విషయాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని కోరారు.అడవుల్లో జీవిస్తున్న ఆదివాసీలను



వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఆదివాసీలను లేకుండా చేసి, అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. దీనిని ప్రజలు, బుద్ధిజీవులు, మేధావులు ప్రజా సంఘాల నాయకులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ భారత దేశ సంపద మొత్తం 500 మంది చేతుల్లో ఉందని, దేశ పాలకులు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ దేశ సంపదని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు అందరికీ వర్తింప చేయాలని, కనీస సదుపాయాలైన కూడు గుడ్డ విద్యా వైద్యం ఉపాధి మొదలైన సదుపాయాలు అందరికీ అందాలన్నారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డు, ఆరవ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 1/70 యాక్టు ను పైసా చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూ ఆదివాసులకు రక్షణ కల్పించాలని కోరారు. సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ... మన దేశం 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లో బంధీ అయ్యి నిరంకుశత్వంతో నియంతృత్వంతో బానిసత్వంతో మగ్గిపోతుంటే, ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు వారి ప్రాణాలను త్యాగం చేసి దేశానికి స్వసంత్రం సిద్ధిస్తే, దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛ సమానత్వం సాభ్రాదృతతో బ్రతకాలని అందరికీ సమాన హక్కులు వర్తించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సార్వసత్తాక సార్వభౌమ సామ్యవాద ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగంగా రూపొందినప్పటికీ, ఈ దేశ పాలకులు 78 సంవత్సరాల స్వతంత్ర దేశంలో పెట్టుబడిదారులకు,దళారులకు కొమ్ముకాస్తూ, భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారని ఆవేదన చెందారు. బుద్ధి జీవులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు, యువకులు,కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు అందరూ ఏకమై ఐక్య పోరాటాలతో రాజ్యాంగ రక్షణకు ముందుకు సాగాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. అటవీ సంపదను కాపాడుతున్న ఆదివాసులపై దాడులు ఆపి అక్కడ నెలకొల్పిన పోలీస్ క్యాంపులను ఎత్తివేయాలని, చత్తీస్‌గడ్ దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ కగార్ లో మావోయిస్టుల నెపంతో చంపేసిన ఆదివాసి కుటుంబాలకు రెండు కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ విషయంపై సిట్టింగ్ జడ్జిని నియమించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు నారా వినోద్, బొడ్డుపల్లి రవి, లక్ష్మణ్, ప్రజాకవి, సామాజిక కార్యకర్త, ఏలేశ్వరం వెంకటేశ్, రైతు కూలీ సంఘం వెలుతురు సదానందం, జి రాములు, పార్వతక్క, సమతా సైనిక నాయకులు చీమల ఆనంద్, కమ్మగిరి శ్రీకాంత్, ఆదివాసి సంఘం నాయకులు సోయం జనార్ధన్, నేతకాని సంఘం నాయకులు కామెర ప్రకాష్, కుమ్మరి మల్లేష్, మేర సంఘం నాయకులు గూడూరి లవన్ కుమార్, బీసీ ఆజాద్ సంఘం నాయకులు శ్రావణ్ , సింగరేణి కార్మికులు అక్కపెల్లి మహేందర్, రైతు సంఘం నాయకులు గొట్టే లింగన్న, నరేష్, పెళ్లి మల్లన్న, స్వామి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కవి కోకిల సరోజినీ నాయుడు
75 వర్ధంతి కి నివాళులర్పించి :- కందుల



పొన్నూరు (జనం రిపోర్టర్) :భారతదేశ స్వాతంత్ర్య సమరనారి, కవి కోకిల సరోజినీ నాయుడు 75 వర్ధంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు .ఆదివారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద సరోజినీ నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు .అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ తూర్పు బెంగాల్ లో బ్రాహ్మణ గ్రామంలో గోప్ప పండితుడైన ఉపాధ్యాయుడు అయినా అఘోరనాథ్ చటర్జీ,వరద సుందరి పుణ్య దంపతులకు 1979 ఫిబ్రవరి 13న సరోజినీ నాయుడు జన్మించారు. కుల పట్టింపులను దాటుకొని 1898 లో గోవింద రాజూలు నాయుడుతో వివాహం జరిగినాక సరోజినీ నాయుడు అయింది సరోజినీ దేవి బహుముఖ ప్రజ్ఞాశాలి,గానకోకిల 1931 లో మహిళా ప్రతినిధిగా ఆమె గాంధితో పాటు లండన్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ కీ వెళ్ళిందని చరిత్ర చెపుతోంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆమె మొదటి వరుసలో ఉన్న రాజకీయ నాయకురాలు గోప్ప వక్త మహిళా హక్కుల కోసం పోరాడే గోప్ప స్త్రీ గాంధీని ఎప్పుడు గురువు సరోజినీ నాయుడు భావించేవారని చరిత్ర చెపుతోంది .సరోజినీ నాయుడు కి దక్కిన గౌరవాలు 1918 లో కజీవర ప్రోవైన్షియల్ కాంగ్రెస్ అధ్యక్ష చేపట్టడం 1924 కెన్యాకీ సౌతాఫ్రికాకి సుహృద్భావనదూతగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు భారతదేశం గురించి చెప్పేందుకు భారతదేశం తరుపున ప్రధాన వక్తగా 1947 లో ఆగస్టులో ఉత్తరప్రదేశ్ కి గవర్నర్ పదవి చేపట్టడం 1949 మార్చి 02వ తేదిన మరణించారు. ఇంతటి మహోనీయురాలు నీ ప్రతి ఒక్క భారతీయ పౌరుడు స్మరించుకోవాలి అవసరం ఉందని కందుల వేణు వర్ధన్ పేర్కొన్నారు.

చిట్టిగిద్ద గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ వార్షికోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించిన చేవెళ్ల కాంసెన్సీ ఇంచార్జి పామేనా భీమ్ భరత్..!!

రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ గణపురం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని చిట్టి గిద్ద గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవలు నిర్వహిస్తున్న సందర్భంగా కార్యక్రమానికి హాజరైన చేవెళ్ల కాంసెన్సీ ఇన్చార్జి భీమ్ భరత్ నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి, చిట్టి గీత ఎంపీటీసీ ఎగ్బాల్ గ్రామ మాజీ సర్పంచ్ లలిత సుధాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి, కొండల్ యాదవ్,స్వామి వారి ఆశిస్తులు తీసుకున్న చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

ఘనంగా ఫూలే అంబేద్కర్ జ్ఞానమాల...
అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన, తీట్ల రమేష్ బాబు, మైస రాజేష్....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం :మార్చ్ 02. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం, 76 సంవత్సరాలు గడుస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో...ఎన్ టి పి సి పట్టణంలో ఫూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాలు చేపట్టారు, ఆలయ ఫౌండేషన్ సి ఈ ఓ తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో- కన్వీనర్ పెగడపల్లి నారాయణ లు ఎన్ టి పి సి (జ్యోతి నగర్) పట్నంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దళిత బడుగు అనగారిన వర్గాల హక్కుల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. పూలే అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని దళిత బహుజనులు ముందుకు వెళ్లాలని అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎన్ టి పి సి పట్టణ అధ్యక్షులు దొమ్మటి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్ పెగడపల్లి నారాయణ, లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సురేష్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్, ముడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, సానాపూర్ శ్రీనివాస్, రేవల్లి లక్ష్మణ్ రెండో డివిజన్ అధ్యక్షులు నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కైలాస నాథ స్వామి మహాశివరాత్రి మహోత్సవాలు

ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి

ఘన స్వాగతం పలికిన కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు



నందలూరు, (జనం రిపోర్టర్) :మండలంలోని టంగుటూరు గ్రామంలో శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కైలాస నాథ స్వామి మహోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు చలమల రమేష్ బాబు మరియు గుజ్జల ఈశ్వరయ్య, గ్రామస్తుల ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన మేడా విజయ శేఖర్ రెడ్డి కి ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్తులు బాణసంచా పేలుస్తూ బ్యాండ్ బాజా తోటి భారీగా ఘన స్వాగతం పలుకారు. అనంతరం కార్య నిర్వాహక సభ్యులు శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం కమిటీ మెంబర్స్ నిర్వహించిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కైలాస నాథ స్వామీ ఆలయానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉందని, ప్రతి సంవత్సరం మహాశివరాత్రి ఉత్సవాలకు ఇక్కడికి రావడం చాలా సంతోషమని, టంగుటూరు గ్రామ ప్రజలకు ఆయనకు చాలా దగ్గర సంబంధాలు ఉన్నాయని తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మీ నరసయ్య, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్,మదన్ మోహన పురం సర్పంచ్ చుక్క యానాది,కోనాపురం ఉపసర్పంచ్ పుల్లయ్య, మురహరి,షేక్ అహ్మద్ భాష,కొండయ్య,చుక్క వెంకటేశ్వర్లు,దళిత నాయకుడు సాతపల్లి వెంకీ, ఎన్టీఆర్ కాలనీ బాలిపోగు సుభాష్,కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం,ఎల్లమ్మరాజు పల్లి శ్రీనివాసులరెడ్డి,సుబ్బారెడ్డి, తెదేపా పార్టీ సీనియర్ నాయకులు మండెం నాగరాజు,మైనార్టీ నాయకులు షేక్ షర్మిల,షేక్ మౌల,పఠాన్ మహర్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.



రామగుండం నియోజకవర్గం లో ఎమ్మెల్యే రాజ్ ఠాకుర్

ఆధ్వర్యంలో ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 02. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల తో రామగుండం పట్టణంలో నీ తబిత అనాధ ఆశ్రమం లో అప్పాసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో... శ్రీపాద రావు జయంతి సందర్భంగా అన్న దాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు 88వ. జయంతిని పురస్కరించుకుని,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం పట్టణంలోని తబిత అనాధాశ్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అప్పాసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, ఆశ్రమంలోని పిల్లలకు మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది.రామగుండం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎదునూరి హరిప్రసాద్ మాట్లాడుతూ శ్రీపాద రావు ని స్మరించుకుంటూ, ఆయన కాంగ్రెస్ పార్టీకి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా మంథని లాంటి మారుమూల ప్రాంతాలకు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, మారుమూల గ్రామం ధనువాడ నుండి సర్పంచ్ గా ఎన్నికై తరువాత ఎస్ఎల్బీ బ్యాంకు చైర్మన్గా సమతి అధ్యక్షులు గా 1983 నుండి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా ఆయన ఎదిగిన తీరు సామాన్య కార్యకర్తలకు ఆదర్శం.నిజాయితీ నిబద్ధత గల ప్రజా నాయకుడు శ్రీపాద రావు గారు అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.. ఇంకా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ మాజీ కార్పొరేటర్, వివిధ డివిజన్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు



18 ఏళ్లకు కలుసుకున్న పూర్వ విద్యార్థులు



రామడుగు,(జనం రిపోర్టర్) :ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 18 ఏళ్లకు వారు చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికగా కలుసుకున్నారు.. రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2007-08 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థులంతాఒకే వేదికగా కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.. ఈ సందర్భంగా స్నేహితులంతా 18 ఏళ్లకు వీరు చదువుకున్న పాఠశాలలలో వేదికగా కలుసుకోవడంతో స్నేహితుల కళ్ళలోంచి ఆనంద భాష్పాలు చెమ్మగిల్లాయి. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులైన పార్వతి చిన్నమ్మ రామయ్య రాజిరెడ్డి కర్ణాకర్ పౌలీణ మధులను పూర్వ విద్యార్థుల బృందం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల బృందం పాల్గొన్నారు.

వనపర్తి ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

ఐదేళ్ల క్రితం ఎమ్మెల్యేగా గెలిచి వ్యక్తి రాజకీయాలను కలుషితం చేశారు

కేటీఆర్, హరీష్ సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు

ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా ప్రారంభించిన సి.ఎం.



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :వనపర్తి ఆత్మగౌరవం నిలబెట్టేలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగాఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం,రేవంతన్న భరోసా పథకాన్ని జిల్లాలో ప్రారంభించారు.వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 50 మంది క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీ వర్గాల మహిళలకు కుట్టు మిషన్ లు



పంపిణీ చేసారు.ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా పథకాలను వనపర్తి జిల్లా నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో మొదటగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తారు. ఈ పథకం కింద రాష్ట్రంలో రూ. 36.64 కోట్ల నిధులతో 42,230 మంది మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కొరకు కుట్టు మిషన్లు ఇవ్వనున్నారు. మొదటి విడతగా 10,490 మంది మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేయనున్నారు.జాబ్ మేళా లో ఎంపికైన వారికి ఉద్యోగ నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.మార్చి 1 వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా ఉపాధి కల్పన శిక్షణా శాఖ ద్వారా నాగర్ కర్నూలు ఎం.పి మల్లు రవి, వనపర్తి ఎం.ఎల్. ఏ.తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాలో ఎంపికైన కొంతమంది యువతీ, యువకులకు లాంఛనంగా ఉద్యోగ నియామక ఉత్తర్వులు ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి అంద చేశారు.మార్చి ఒకటిన నిర్వహించిన జాబ్ మేళా లో 39 కంపెనీ లు పాల్గొన గా 572 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఇందులో 154 మందిని షార్ట్ లిస్ట్ చేయగా 95 మంది వివిధ కంపెనీలకు ఎంపిక అయ్యారు.ఎస్.హెచ్.జి.బ్యాంక్ లింకేజీ కింద జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా నాగర్ కర్నూలు, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కును అందించారు.ఎస్.సి., ఎస్టీ కార్పొరేషన్ , బి.సి.కార్పొరేషన్ ద్వారా ఆర్థిక తోడ్పాటు కింద స్వయం ఉపాధి యూనిట్ ఏర్పాటుకు సబ్సిడీ తో చెక్కులు ఒక్కొక్క కార్పొరేషన్ ద్వారా 5 మందికి మొత్తం 15 మంది లబ్ధి దారులకు ముఖ్య మంత్రి చెక్కులు పంపిణీ చేశారు.యూనియన్ బ్యాంక్ రెండు కొత్త బ్రాంచీలను సీఎం ప్రారంభించారు. ముఖ్యమంత్రి స్వగ్రాము



అచ్చంపేట నియోజకవర్గం లోని కొండా రెడ్డి పల్లి, వనపర్తి జిల్లా కలెక్టరేట్(ఐ డి ఓ సి)లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చు వల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ద్వారా పిఎమ్ఈజిపి ముద్ర,సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు,ఎస్.హెచ్.జి.లకు 210 కోట్ల చెక్కు పంపిణీ చేశారు.ఎస్.బి. ఐ బ్యాంక్ ద్వారా వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గృహ నిర్మాణం వాహన, వ్యక్తిగత రుణ వితరణ రుణాలు వనపర్తి , జోగులాంబగద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు డిసెంబర్ 1, 2024 నుండి ఫిబ్రవరి 22 వరకు 275 కోట్ల 52 లక్షల రూ. ల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు.డి.సి.సి.బి ద్వారా వ్యవసాయ, గొర్రెలు, డైరీ యూనిట్ లకు 202 కోట్ల రూ. ల చెక్కు %ణఖీజ% ద్వారా 35 కోట్ల రూ.లు చెక్కు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా హర్వెస్టర్ లు, రైస్ మిల్లు లు, బెకరీ, డైరీ యూనిట్ ల లబ్దిదారులకు 150 కోట్ల 80 లక్షల చెక్కు పంపిణీ చేశారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ద్వారా ఎన్ఎస్ఎంఈ, స్వయం సహాయక మహిళా బృందాలకు రూ. 80 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క), నాగర్ కర్నూల్ ఎం.పి.మల్లు రవి,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబె దుల్లా కొత్వాల్,వనపర్తి ఎం.ఎల్. ఏ తూడి మేఘా రెడ్డి,దేవరకద్ర ఎం.ఎల్. ఏ జి.మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ ఎం.ఎల్. ఏ వీర్లపల్లి శంకర్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి,రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా,రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ వి.సి.అండ్ ఎం.డి.కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట...

చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి భీం భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (జనం రిపోర్టర్) :చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి భీం భరత్ .నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ 4.24000)రూపాయలు నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల) విలువ గల 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని తెలిపారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్.మధుసూదన్ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి,మాజీ వైస్ఎంపిపి బంధయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి,కొండల్ యాదవ్,మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల,రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ గణపురంప్రసాద్ కుమార్,శబరి నాథ్ రెడ్డి , మండలఉపాధ్యక్షులు శివప్రసాద్,ప్రభాకర్ రెడ్డి,సంజీవ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్,మాజీ సర్పంచులు అర్కతల వడ్డెరాములు,పెంటయ్య,ఎంపిటిసిలు తరారి యాదయ్య,ఏక్నాల్,బిసి సెల్ ప్రెసిడెంట్ శ్రీధర్, అర్కతల ఉప సర్పంచ్ సంగారెడ్డి,సీనియర్ నాయకులు చేవెళ్ల యూత్ జనరల్ సెక్రెటరీ ఉపేందర్ రెడ్డి, యావపూర్ గ్రామ

కమిటీ అధ్యక్షుడుమంగలి లక్ష్మణ్ , మీనపల్లి కలాం గ్రామ కమిటీ అధ్యక్షుడు సంగమేష్, మాదారం మాజీ సర్పంచ్ రాములు,ప్రసాద్, మండల సీనియర్ నాయకుడు సాయి కుమార్,మహేందర్ రెడ్డి, కడిచెర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్కయ్య, అడ్వకేట్ఆనందం నాగిరెడ్డిపల్లి గ్రామం కమిటీ అధ్యక్షుడు వెంకట్, బుజంగం,ఆద్నన్, పాండురంగ రెడ్డి,బందయ్య గౌడ్, మాదిరెడ్డిపల్లి తలారి రాజు,శ్యామ్, బాలరాజ్,శేఖర్,బందయ్య, చించల్పేట్ గ్రామ కమిటీ అధ్యక్షులు బేగరీ వెంకటయ్య, అత్తాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదగిరి, నవాబుపేట్ సీనియర్ నాయకుడు సంపత్ కుమార్, పులుమామిడి గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, దాన కర్సింలు, అంతి రెడ్డి గారి బుచ్చిరెడ్డి, పడమటి గోపాల్ రెడ్డి, గేట్ వనంపల్లి ప్రసాద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమోగిన ఆత్మకూరు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్) :ఆత్మకూరు చర్ల పరమేశ్వర స్వామి జాతర మహోత్సవాలు రెండవ రోజు పట్టణంలో ఘనంగా జరిగాయి. చెరువు మధ్యలో వెలిసిన అతి పురాతనమైన చర్ల పరమేశ్వర స్వామి జాతరకు రెండవ రోజు భక్తులు హాజరయ్యారు. ఆదివారం రాత్రి దేవాలయ చైర్మన్ వెంకట నరసింహారావు సభ్యులు మనీ వర్ధన్ రెడ్డి స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. పట్టణ పురవీధుల గుండా స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. భక్తుల శివ నామస్మరణతో ఆత్మకూరు మారుమోగింది. ఈ కార్యక్రమంలో సాయి రాఘవ యాదగిరి శెట్టి నాగేష్ తులసీ రాజు యాదవ్ పరమేష్ నల్లగొండ శ్రీనివాసులు రహమతులతో పాటు పలువురు పాల్గొన్నారు.

పంటలకు నీళ్లు ఇవ్వండి.. మంత్రి ఉత్తమ్ కి హరీశ్ రావు ఫోన్..!



సిద్దిపేట : సిద్దిపేట నియోజకవర్గంలో ఎండిపోతున్న పంటలను కాపాడి రైతులను ఆదుకునేందుకు మిడ్ మానేరు నుండి 1 టీఎంసీల నీటిని రంగనాయక సాగర్ లోకి ఎత్తి పోయాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మాజీ మంత్రి టి.హరీష్ రావు ఫోన్ ద్వారా అభ్యర్థించారు. యాసంగి పంట పూర్తి అయ్యేంత వరకు పంట పొలాలకు సాగు నీటిని అందించాలని కోరినట్లుగా హరీష్ రావు ఎక్స్ వేదికగా వెల్లడించారు. రంగనాయక సాగర్ కింద ప్రతి యేటా గణనీయంగా పంట రాబడి పెరుగుతుందన్నారు. ఈ ఏటా 50 వేల ఎకరాల పంట ఉన్నదని ఫోన్ లో మంత్రి ఉత్తమ్ కు హరీష్ రావు వివరించారు. రంగనాయక సాగర్ లో ఇటీవల మీరు 2.4 టీఎంసీల నీళ్లు పంపింగ్ చేశారని ప్రస్తుతం రంగనాయక సాగర్ లో 1.5 టీఎంసి ల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందాలి అంటే ఇంకా కనీసం 1 టీఎంసీల నీళ్లు అవసరం ఉన్నాయన్నారు . కావున మిడ్ మానేరు నుండి రంగనాయక సాగర్ లోకి వెంటనే నీళ్లు పంపింగ్ చేయాలనీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించగలరని విజ్ఞప్తి చేశారు. రైతులు సాగు నీళ్ల లేక పంటలు ఎండి పోయే పరిస్థితి ఉందని, అన్నదాతలు తీవ్ర ఆందోళన లో ఉన్నారని గుర్తు చేశారు. పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉంది

నాదెండ్ల మనోహర్



పిఠాపురం: పిఠాపురం వేదికగా ఈ నెల 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జన సైనికుడు, వీరమహిళ తీసుకోవాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో దిగ్విజయం సాధించిన అనంతరం జరుగుతున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉందని, సభను జయప్రదం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హోలీ పండగ నాడు నిర్వహిస్తోన్న ఈ సభను పండగ వాతావరణంలో జరుపుకొందామని చెప్పారు. సభ జరిగిన తీరు చూసిన ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు జనసేనే అనుకునేట్టుగా మనందరం కలిసి పని చేద్దామని అన్నారు. సభ నిర్వహణ కోసం వేసిన 14 కమిటీలు... సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి కమిటీ మరో కమిటీతో సమన్వయం చేసుకుంటూ సభను జయప్రదం చేయాలని సూచించారు. ఈ నెల 8వ తేదీన కాకినాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆవిర్భావ సభ నిర్వహణ కోసం నియమించిన కమిటీలతో నాదెండ్ల మనోహర్ నేడు కాకినాడలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు 2014లో జనసేన పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించినప్పుడు నుంచి ఎన్నో కష్టనష్టాలు, అటుపోటులను తట్టుకొని పార్టీని తన సొంత రెక్కల కష్టంతో ముందుకు నడిపారు. ఇన్నేళ్ల పార్టీ ప్రస్థానంలో ఎనాడూ కూడా రాజకీయ లబ్ధి కోసం ఆయన పని చేయలేదు. మానవత్వం, నిజాయతీతో కూడిన విలువైన ప్రయాణం మాత్రమే చేశారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని విధంగా వంద శాతం స్ట్రైక్ రేట్ తో ఈ రోజు మనం విజయం సాధించాం. పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్నాం" అని వివరించారు.

రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్

పొత్తు నిలబెట్టడానికి ఆయన ఎన్నో త్యాగాలు చేశారు. బీజేపీ కోసం తన సీట్లను త్యాగం చేశారు. చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ ను నిరసిస్తూ పరామర్శించడానికి వస్తుంటే ఆయన విమానం టేకాఫ్ కాకుండా చేశారు. రోడ్డు మార్గంలో వస్తే బోర్డర్ లో పోలీసులు అడ్డుకున్నారు. జోరు వానలో జన సైనికులు, వీర మహిళలు ఆయనకు ఎంత అండగా నిలబడ్డారో ఆనాడు మనం చూశాం. రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్. అది ఎవరూ మరిచిపోకూడదు. చంద్రబాబు గారిని పరామర్శించిన అనంతరం పొత్తుపై ప్రకటన చేశారు. బీజేపీని ఒప్పించి కూటమి కట్టడానికి కారకుడయ్యారు. ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకున్నా మనందరం ఆయన వెనుక నడవాలి.

ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు తెలుసు

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇగోలు పక్కన పెట్టి మనందరం కలిసి పనిచేయాలి. చిన్న చిన్న అభిప్రాయభేదాలు ఉంటే మనం మాట్లాడుకుంటే సమసిపోతాయి. కూటమిలో ఉన్న మూడు పార్టీలు సమానమే. ఒకరు ఎక్కువ... ఇంకొకరు తక్కువ కాదు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ఇంతటి ఘన విజయం సాధ్యమైంది. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని అసెంబ్లీ సాక్షిగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. ఆయన తన భవిష్యత్తు గురించి ఆలోచించకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. రాజకీయంగా మనందరికీ ఆకాంక్షలు ఉంటాయి. చిన్న చిన్న పదవులు ఆశిస్తాం. అధ్యక్షులు దృష్టిలో అన్ని ఉన్నాయి. ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు బాగా తెలుసు.

ఢిల్లీలో ఆ వాహనాలకు పెట్రోల్, డీజిల్ బంద్

15 ఏళ్లు పైబడిన వాహనాలకు ఏప్రిల్ 1 నుంచి బంకుల్లో నో పెట్రోల్, డీజిల్

ఈ మేరకు పెట్రోల్ బంకులకు రవాణాశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఆదేశాలు

ఈ వాహనాలను గుర్తించేందుకు పెట్రోల్ బంకుల్లో ప్రత్యేక పరికరాల ఏర్పాటు

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య భూతంతో పోరాడుతున్న విషయం తెలిసిందే. రోజురోజుకీ అక్కడ కాలుష్యం పెరుగుతోంది. దీంతో కాలుష్య నివారణకు ఢిల్లీ సర్కార్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయవద్దని ఆదేశించింది. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఈరోజు ఢిల్లీలోని అన్ని పెట్రోల్ బంకులకు ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 1 నుంచి అందరూ తప్పకుండా నిబంధనలు అమలు చేయాలని బంకుల యజమానులను ఆదేశించారు. వాయు కాలుష్యంతో ఢిల్లీ సతమతమవుతోందని, ఇకపై కఠిన నిర్ణయాలు తప్పవని మంత్రి చెప్పారు. అప్పుడే పరిస్థితుల్లో ఎంతోకొంత మార్పు రావొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వాహనాలను గుర్తించేందుకు పెట్రోల్ బంకుల్లో ప్రత్యేక పరికరాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే 2025 చివరి నాటికి పబ్లిక్ సీఎన్‌జీ బస్సుల్లో 90 శాతం బస్సులను తొలగిస్తామని ప్రకటించారు. వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టున్నట్లు మంత్రి మంజీందర్ సింగ్ తెలిపారు.


ఇంకా జనాల వద్ద రూ.2 వేలు కరెన్సీ నోట్లు...

ఆర్బీఐ నివేదికలో ఆసక్తికర అంశాలు

గతంలో రూ.2 వేల నోటు తీసుకువచ్చిన కేంద్రం

కొంత కాలానికి మార్కెట్ నుంచి ఉపసంహరణ

ప్రజల వద్ద ఇంకా రూ.6,471 కోట్ల విలువ చేసే రూ.2 వేలు నోట్లు



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా నివేదికలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. గతంలో కొన్ని రకాల కరెన్సీ నోట్లను రద్దు చేసి, రూ.2 వేల నోటును తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం... కొన్ని నాళ్లకే రూ.2 వేల నోటును మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ, ప్రజల వద్ద ఇంకా రూ.2 వేలు కరెన్సీ నోట్లు ఉన్నాయని ఆర్బీఐ వెల్లడించింది. చలామణిలో ఉన్న రూ.2 వేలు కరెన్సీ నోట్లలో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్ద చేరినప్పటికీ... ప్రజల వద్ద ఇంకా రూ.6,471 కోట్ల విలువ చేసే రూ.2 వేలు నోట్లు ఉన్నాయని వివరించింది. కాగా, బ్యాంకులద్వారా రూ.2 వేలు నోట్లను మార్చుకునే వెసులుబాటు 2023 అక్టోబరు 7వ తేదీతో ముగిసింది. ఆ తర్వాత ఆర్బీఐ రీజినల్ ఆఫీసుల్లోనే నోట్ల మార్పిడికి అవకాశం ఇస్తున్నారు. ఇప్పటికీ ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్ల మార్పిడికి, డిపాజిట్ చేసేందుకు అవకాశం ఉందని... తమ కార్యాలయాల వద్దకు రాలేని వారు పోస్టల్ శాఖ ద్వారా కూడా నోట్లను పంపవచ్చని ఆర్బీఐ వెల్లడించింది.

మున్సిపాలిటీలకు మంత్రి నారాయణ గుడ్ న్యూస్

ఈ ఏప్రియల్ నుంచి మున్సిపాల్టీల నిధులు ఆయా మున్సిపాల్టీల అభివృద్ధికేనన్న మంత్రి నారాయణ

అమరావతి నిర్మాణం కోసం ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని వెల్లడి

మార్చి 10 తర్వాత అమరావతి నిర్మాణ పనులు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోని మున్సిపాలిటీలకు మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త చెప్పారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు, సీఆర్డీఏ కు అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వానికి పాలన చేతకాకపోవడంతో కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం మళ్లించారని, దీంతో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇక మున్సిపల్ శాఖ విషయానికి వస్తే ప్రజలు మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు ప్రజలు చెల్లించే పన్నులు చట్టం ప్రకారం స్వపరిపాలనలో భాగంగా ఆ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయవచ్చని అన్నారు. డ్రెయిన్లు శుభ్రం చేసుకోవడం, తాగు నీటి అవసరాలకు వినియోగించుకోవడం, స్వచ్ఛతా తదితర ప్రజోపయోగకర కార్యక్రమాలకు కౌన్సిల్ ఆమోదంతో ఖర్చు చేసుకోవచ్చని, అయితే గత ప్రభుత్వం స్వపరిపాలనకు చరమగీతం పాడుతూ సీఎఫ్ఎంఎస్‌కు మళ్లించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయన్నారు. దీంతో కనీసం బ్లీచింగ్ కొనటానికి కూడా నిధులు లేక అల్లాడిపోయే పరిస్థితి నెలకొందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఏప్రియల్ ఒకటి నుంచి ఏ మున్సిపాల్టీలో వసూలయ్యే పన్నులు ఆ మున్సిపాల్టీయే ఖర్చు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అమరావతి టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందని, మార్చి పదో తేదీన టెండర్లు ఖరారు చేసి ఆ తర్వాత పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ప్రణాళికాబద్ధంగా అమరావతి నిర్మాణ పనులు చేస్తామన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రాజధాని స్వయం సమృద్ధి ప్రాజెక్టు అని, ఎక్కడా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి అదనంగా ఖర్చు పెట్టడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలు కట్టే పన్నుల నుంచి ఒక్క పైసా కూడా దీనికి వినియోగించడం లేదని వారిపై ఎలాంటి భారం లేదని స్పష్టం చేశారు. అందుకే ప్రపంచ బ్యాంకు, ఈడీబీ, హడ్కో లాంటి సంస్థలు రాజధాని నిర్మాణానికి రుణాలు మంజూరు చేశాయని తెలిపారు. అమరావతి సీడ్ కేపిటల్ నుంచి 16 వ నెంబర్ జాతీయ రహదారికి కలిపే రోడ్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి చెప్పారు. వీటి తర్వాత మధ్యలో నిర్మాణం నిలిచిపోయిన సీడ్ యాక్సిస్ రోడ్ నిర్మాణం కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

రేవంత్ చేసింది చెబితే చెవుల్లోంచి రక్తం కారుతుంది




హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని, కానీ నేరాల్లో.. అప్పుల్లో ఆ రైజింగ్ కనిపిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఎద్దేవా చేశారు. శనివారం బీఆర్ఎస్ చేరికల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై, రేవంత్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పార్టీకి కొత్త ఇంచార్జి వస్తే సమావేశం పెట్టారు. ఆ మీటింగ్‌లో సీఎం రేవంత్ మూడు ఆణిముత్యాల్లాంటి మాటలు చెప్పారు. మంచి మైకులో చెప్పాలని.. చెడు చెవిలో చెప్పాలని ఆయన అన్నారు. మైక్‌లో చెప్పడానికి రేవంత్ రెడ్డి చేసిన మంచి ఏం లేదు. ఆయన చేసిన చెడు చెబితే చెవుల నుంచి రక్తం కారుతుంది. జనం కాంగ్రెస్‌ను.. రేవంత్‌ను తిట్టుకుంటున్నారు అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ కొత్త ఇంచార్జి మీనాక్షి నటరాజన్ నా బ్యాగులు మోయవద్దని అంటున్నారు. కానీ, ఆమె వాస్తవాలు తెలుసుకోవాలి. మీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డి బ్యాగులు మోసి ఇక్కడికి వచ్చారు. రేవంత్ రెడ్డికి టింగ్.టింగ్ అంటే నచ్చదు. అందుకే రేవంత్ రెడ్డి టకీ,టకీ మని పైసలు పడతాయని అన్నారు. మరి ఇప్పటి వరకు ఎవరికైనా టకీ,టకీ మని పైసలు పడ్డాయా?. పదిశాతం ఖర్చు పెడితే శ్రీశైలం జలాలు చేవెళ్లకు వచ్చేవి కానీ రేవంత్ రెడ్డికి ఇష్టం లేక చేయడం లేదు. కమీషన్లు రావనే ఉదేశ్యంతోనే పాలమూరు, రంగారెడ్డి పూర్తి చేయడం లేదు. మూసీ వలన జరిగే లాభం ఎంత. కమీషన్ల కోసమే మూసీ అనే రంగుల సినిమా చూపుతున్నారు. మూసీతో 50-70 వేల కోట్లు కమీషన్లు తీసుకొని ఢిల్లీకి మూటలు పంపి సీఎం కుర్చీని కాపాడుకోవాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారు. నీళ్లు పాతాలానికి వెళ్లాయి నిధులు ఢిల్లీకి పోతున్నాయి. తెలంగాణ రైజింగ్ అని రేవంత్ రెడ్డి అంటున్నారు. కానీ, ఆ రైజింగ్ క్రైమ్ రేట్‌లో, అప్పుల్లో కనిపిస్తోంది. ఆత్మహత్యల్లో రైజింగ్, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యల్లో రైజింగ్. గురుకుల పాఠశాలల విద్యార్థుల మరణాల్లో రైజింగ్. కేసీఆర్ అప్పులు తెచ్చి మరీ ఆస్తులు సృష్టించారు. మరి ఈ ఏడాదిలో లక్షా 50 వేల కోట్ల రూపాయలు అప్పు చేసి రేవంత్ ఏం సాధించారు?. రేవంత్ రెడ్డి హైడ్రా పెట్టింది నా కోసమే. అధికారంలోకి వచ్చి 15 నెలల తర్వాత ఇంకా కేసీఆర్ ను తిట్టుకుంటా బ్రతుకుతావా?. అన్ని చూసుకోకుండా ఆగం,ఆగంగా కమీషన్ల కోసం %ఖాదీజ% పనులు ప్రారంభించారు. ఎనిమిది మంది చిక్కుకుంటే.. సహాయక చర్యల పేరుతో మంత్రులు చాపల కూరలు తింటున్నారు కేసీఆర్ మన ఇంట్లో పెద్ద మనిషి,బాపు లాంటోడు కాబట్టే ప్రజలు గుర్తు తెచ్చుకుంటున్నారు. కేసీఆర్ దళంలోకి.. గులాబీ వనంలోకి కార్తీక్ రెడ్డి ని ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయి. త్వరలోనే కార్తీక్ ఎమ్మెల్యే అయ్యి అసెంబ్లీలో అడుగుపెడతారు. కేసీఆర్ కు తెలంగాణపై ఉండే ప్రేమ కాంగ్రెస్,బీజేపీకి ఒక్క శాతం అయినా వుంటుందా?. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచి ఏం చేసింది?. ఒక్క రూపాయి ఇవ్వని బీజేపీ నేతలు ఓట్లు ఎట్లా అడుగుతారు?. దేవుని పేరు చెప్పి ఓట్లు అడుగుతారా?. మనల్ని మనం ఓడించి.. మంది ముందు దరఖాస్తు పెట్టే పరిస్థితి వచ్చింది. పంచాయతీ ఎన్నికలు అయినా పార్లమెంట్ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసం వచ్చి మిమ్మల్ని మోసం చేస్తారు.. జాగ్రత్త" అని కేటీఆర్ అన్నారు.

8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లే - మంత్రి జూపల్లి



హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో చిక్కుకుపోయిన ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు భావిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. శనివారం రెస్క్యూ ఆపరేషన్ పురోగతిపై అధికారులు, నిపుణులతో సమీక్ష నిర్వహించిన అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు."గత ఎనిమిది రోజులుగా 12 రెస్క్యూ టీమ్‌లు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఆధునిక టెక్నాలజీతో వెతికినప్పుడు, టన్నెల్‌లో చిక్కుకుపోయిన ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించాం. 99% ఇదే నిజమని చెప్పొచ్చు, కానీ చివరి 1% ఖచ్చితంగా చెప్పలేం" అని మంత్రి తెలిపారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని మంత్రి జూపల్లి తెలిపారు. చిక్కుకున్న కార్మికుల ఆచూకీ మరికొద్ది గంటల్లో లభించే అవకాశం ఉందని వెల్లడించారు. టన్నెల్ వద్ద సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించిన ఆయన, "జాగ్రత్తగా తవ్వకాలు చేపడుతున్నాం. మనుషుల ఆనవాళ్లు కనబడిన చోట పనులు కొనసాగుతున్నాయి" అని తెలిపారు."5-8 మీటర్ల లోతులో నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కన్పించాయి. మిగిలిన నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 11 విభాగాల రెస్క్యూ బృందాలు పనిచేస్తున్నాయి. కొన్ని విమర్శలు వస్తున్నా, లోపల పరిస్థితులు ఎంత క్లిష్టంగా ఉన్నాయో విమర్శకులకు తెలియదు. అక్కడ పరిస్థితులు ప్రత్యక్షంగా చూస్తే, ఎంత ప్రమాదకరంగా ఉందో అర్థమవుతుంది" అని మంత్రి అన్నారు."కాళేశ్వరం ప్రాజెక్టులో 200 కిలోమీటర్ల సొరంగం తవ్వగలిగారు. మరి గత 10 ఏళ్లలో ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ 20 కిలోమీటర్లను పూర్తిచేయలేకపోయారు? ఇంతకుముందే ఈ పనులు పూర్తి చేసి ఉంటే, ఈ ఘోరమైన ప్రమాదం జరిగి ఉండేది కాదేమో?" అని మంత్రి జూపల్లి ప్రశ్నించారు."మొత్తం నాలుగు మృతదేహాలు మట్టిలో మూడు ఫీట్ల లోతులో ఉన్నట్లు గుర్తించాం. మిగిలిన నాలుగు మృతదేహాలు భారీ యంత్రం కింద ఉన్నట్లు తేలింది. వీటిని స్వయంగా బయటకు తీసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మృతదేహాలను యంత్రాలతో కాకుండా, మనుషుల సహాయంతో వెలికితీసే ప్రయత్నం చేస్తున్నాం" అని ఆయన వివరించారు."24 గంటల్లో నాలుగు మృతదేహాలను వెలికితీస్తాం. మిగతా నాలుగు మృతదేహాలను 450-550 టన్నుల బరువు ఉన్న మిషన్‌ను విడిభాగాలుగా కట్ చేసి బయటకు తీసేందుకు చర్యలు చేపడుతున్నాం" అని మంత్రి తెలిపారు. "ఈ ప్రమాదంలో బాధితులను కనుగొనడంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదని స్పష్టం చేస్తున్నా" అని ఆయన అన్నారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ, "ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. అయితే, కొంతమంది నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా అనవసర విమర్శలు చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు రాజకీయాలు మాని, బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి" అని హితవు పలికారు.





ఈ వేసవిలో ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ఆహారాలకు దూరంగా ఉండండి..! కొన్నింటిని మచ్చిక చేసుకోండి..




ఫిబ్రవరి అయిపోయిచ్చింది.. అప్పుడే వేసవి ప్రతాపంప్రారంభమైంది. సన్బర్న్ నెమ్మదిగా పెరుగుతోంది. ఈ ఏడాది ఎండ వేడిమి మరింత పెరిగే అవకాశం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యత. అందుకు శరీరాన్ని ఎల్లప్పుడూ హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలి. వేసవి కాలంలో ఎక్కువగా నూనె, వేపుడు పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది. జంక్ ఫుడ్స్ అనారోగ్యం కలిగిస్తాయి. ముఖ్యంగా వేసవిలో ప్రాసెస్ చేసిన, వేయించిన ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. నూనె పదార్థాలు తీసుకోవడం వల్ల పొట్ట భారంగా మారి జీర్ణక్రియ మందగిస్తుంది. వేసవి కాలంలో టీ, కాఫీలు తాగడం రోజంతా మానేయాలి. వేడి పానీయాల వినియోగాన్ని తగ్గించండి. లేదంటే అనారోగ్య సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. శరీరం అంతర్గత ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ చెదిరిపోతుంది. చికెన్-మటన్ వంటి ఆహారాలు శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి. కాబట్టి వేసవిలో మాంసానికి దూరంగా ఉండటం మంచిది. అలాగే స్పైసీ ఫుడ్ ఎక్కువగా తినకూడదు. ఇది అధిక చెమట, నిర్జలీకరణానికి దారితీస్తుంది. కడుపు చల్లగా ఉండేందుకు ఐస్‌క్రీం, శీతల పానీయాలు వంటివి కూడా తీసుకోవద్దు. ఐస్ క్రీం జీర్ణక్రియ సమయంలో శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. జలుబు, జ్వరం వంటివి ఎటాక్ చేస్తాయి. కాబట్టి ఇలాంటి కృత్రిమ పానీయాలకు దూరంగా ఉండండి.

వేసవిలో కచ్చితంగా తినాల్సినవి ఇవే..

వేసవిలో ఆహారం తింటూ సులువుగా బరువు తగ్గొచ్చు. వేసవిలో కచ్చితంగా తినాల్సిన ఆహారాలలో సీజనల్ పండ్లయినా పుచ్చకాయలు, మామిడి, బెర్రీలు కచ్చితంగా తినాలి. వాటిలో నీటి శాతం కూడా ఎక్కువ. పైనాపిల్, పీచెస్ వంటివి మన శరీరాన్ని హైడ్రేటింగ్‌గా ఉంచేందుకు ఉపయోగపడతాయి. అవి తినడం వల్ల అందే క్యాలరీలు తక్కువే. కొవ్వు శాతం సున్నా. వేసవిలో కొబ్బరినీళ్ళకు మించిన ఔషధం లేదు. వీటిలో ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. రోజుకో కొబ్బరి బోండం తాగిన చాలు, రోజంతా శరీరంలో వేడి పెరగకుండా అడ్డుకోవచ్చు. పండ్లు లేదా కూరగాయలతో చేసిన సలాడ్‌ను రోజూ తినాలి. ఇది తేలికపాటి ఆహారం. శక్తిని మాత్రం అందిస్తుంది.

చేపలను తినలేరా.. అయితే ఈ 13 ఫుడ్స్‌పై ఒక లుక్కేయండి..!




మన శరీరానికి అవసరమయ్యే పోషకాల్లో ప్రోటీన్ కూడాఒకటి. కణాల పెరుగుదలకు వాటి నిర్మాణానికి, ఎముకలను ధృడంగా ఉంచడంలో, హార్మోన్లను ఉత్పత్తిలో, ఎంజైమ్ ల తయారీలో ఇలా అనేకరకాలుగా ప్రోటీన్ మనకు సహాయపడుతుంది. మన శరీరానికి ప్రోటీన్ ఎంతో అవసరం. మన శరీరానికి ఒక కిలో బరువుకు ఒక గ్రాము ప్రోటీన్ అవసరమవుతుంది. అయితే ప్రోటీన్ కలిగిన ఆహారం అనగానే అందరికి చేపలే గుర్తుకు వస్తాయి. చేపలల్లో ప్రోటీన్ ఉన్నప్పటికి అందరూ వీటిని ఆహారంగా తీసుకోలేరు. చేపల కంటే ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలు కూడా అనేకంగా ఉంటాయి. చేపలు వంటి మాంసాహారంతో పాటు వృక్ష సంబంధిత ఆహారాల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల మనం మన శరీరంలో ప్రోటీన్ లోపం ఏర్పడకుండా చూసుకోవచ్చు. చేపల కంటే ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో సోయాబీన్స్ కూడా ఒకటి. 100గ్రాముల సోయాబీన్స్ లో 36 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. చికెన్ లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల చికెన్ లో 31 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఫిట్ గా ఉండాలనుకునే వారు చికెన్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. పల్లీలల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల పల్లీలల్లో 25 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పల్లీలను నానబెట్టి లేదా ఉడికించి తీసుకోవడం వల్ల ప్రోటీన్ లోపం రాకుండా చూసుకోవచ్చు. కోడిగుడ్డులో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాములకు గాను 13గ్రాముల ప్రోటీన్ ను గుడ్లు అందిస్తాయి. వీటిని ఉడికించి తీసుకోవడం మంచిది. బాదంపప్పులను తీసుకోవడం వల్ల కూడా మనం తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. 100 గ్రాముల బాదంపప్పులో 21గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని నీటిలో నానబెట్టి పైన పొట్టును తీసేసి తినడం వల్ల ప్రోటీన్ తో పాటు ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. పాల నుండి తయారు చేసే చీజ్ లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల ప్రోటీన్ లో 11గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. చీజ్ ను సలాడ్ వంటి వాటితో కలిపి తీసుకోవడం వల్ల రుచితో పాటు ఆరోగ్యాన్ని పొందవచ్చు. శనగలల్లో కూడా ప్రోటీన్ ఉంటుంది. 100గ్రాముల శనగలల్లో 19 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని ఉడికించి సలాడ్, సూప్ లేదా కూరగా చేసి తీసుకోవడం వల్ల తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. ప్రోటీన్ కలిగి ఉండే ఆహారాల్లో గుమ్మడిగింజలు కూడా ఒకటి. 100గ్రాముల గుమ్మడి గింజలల్లో 19గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. సలాడ్స్, పెరుగు, ఓట్ మీల్ వంటి వాటిపై ఈ గింజలను చల్లి తీసుకోవచ్చు. పెరుగులో కూడా ప్రోటీన్ ఉంటుంది . 100 గ్రాముల పెరుగులో 11 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పెరుగును తీసుకోవడం వల్ల ప్రోటీన్ తో పాటు క్యాల్షియం వంటి ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. పప్పులల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాములకు గానూ 9 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. రోజూ మన భోజనంలో పప్పుదినుసులు ఉండేలా చూసుకోవడం వల్ల ప్రోటీన్ లోపం రాకుండా చూసుకోవచ్చు. ఇక పాలల్లో కూడా ప్రోటీన్ ఉంటుంది. 100 గ్రాముల పాలల్లో 8గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఓట్స్ కూడా ప్రోటీన్ ను కలిగి ఉంటాయి. 100గ్రాముల ఓట్స్ లో 26గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఈ విధంగా ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మనం ప్రోటీన్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఇతర పోషకాలను కూడా పొందవచ్చు.

ఇదొక్కటి వాడితే చాలు.. చీటికిమాటికీ హాస్పిటల్‌కు వెళ్లే పనుండదు



ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. చీటికి మాటికి వైద్యుల దగ్గరకు పరుగెడుతూనే ఉంటారు కొందరు. నిజానికి మన వంటిల్లే ఒక దివ్య ఔషధాలయం అని చెప్పవచ్చు. వంటింట్లో ప్రతినిత్యం మనం నిత్యం వాడే పదార్థాల్లోనే చాలా ఔషధాలు ఉన్నాయని మనకు తెలియదు. వాటిలో ముఖ్యమైనది నల్ల జీలకర్ర. ఈ ఒక్కటి మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే ప్రతిసారీ వైద్యుల వద్దకు పరుగెత్తే అవసరం ఉండదంటున్నారు ఆహార నిపుణులు. ఈ నల్ల జీలకర్రను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి. నల్ల జీలకర్రలో విటమిన్ ఏ, సీ, బీ, ఫాస్పరస్ వంటివి పుష్కలంగా ఉన్నాయి. నల్లజీలకర్రను ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా వాడుతుంటారు. ఉదయాన్నే నల్లజీలకర్రను తీసుకోవడం వల్ల అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. నల్లజీలకర్ర వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. నల్లజీలకర్ర వాడటం వల్ల రక్త క్యాన్సర్ కణాల అభివృద్ధిని ఆపుతుంది. . శరీరంలో బ్యాక్టీరియాను చంపుతుంది. న్యుమోనియా, చెవి సమస్యలు రావు. నల్ల జీలకర్రను ఆయుర్వేదంలో ఎక్కువగా వినియోగిస్తారు.

బాబోయ్.. ప్లాస్టిక్ భూతం పగబడుతోంది..! కడుపులో పిండాన్నీ వదలక వెంటాడుతోంది.. శాస్త్రవేత్తల ఆందోళన



సామాన్యుడు తన దైనందిన జీవితంలో ప్లాస్టిక్‌పై పూర్తిగా ఆధారపడి జీవిస్తున్నాడు. ఉదయం నిద్రలేచి నీళ్లు తాగింది మొదలు.. రాత్రి నిద్రపోయే వరకు ప్రతి పనిలో ప్లాస్టిక్ వాడకం తప్పనిసరి అయిపోయింది. వాటర్ బాటిల్స్, టీ కప్పులు, టీ బ్యాగులు, వాషింగ్ పౌడర్, కాస్మెటిక్ ఉత్పత్తులు మొదలైన వాటిలో కూడా ప్లాస్టిక్ కనిపిస్తుంది. మానవ శరీరానికి ప్రమాదకరమైన మైక్రోప్లాస్టిక్ వీటిలో ఉంటుంది. దీనిపై పరిశోధన చేసేందుకు ఓ టూల్ వచ్చింది. న్యూ మెక్సికో హెల్త్ సైన్సెస్ యూనివర్శిటీలోని శాస్త్రవేత్తలు ఈ మైక్రోప్లాస్టిక్‌లు మానవుని మావిలో ఎన్ని ఉన్నాయో పరీక్షించడానికి ఈ కొత్త సాధనాన్ని ఉపయోగించారు. టాక్సిలాజికల్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైన వివరాల ప్రకారం.. సైంటిస్టులు 62 మంది గర్భిణుల శాంపిళ్లను పరిశీలిస్తే ప్రతి గ్రాము కణజాలంలో 6.5 నుంచి 790 మైక్రోగ్రాముల మైక్రో ప్లాస్టిక్ కనిపించింది. వాతావరణంలో మైక్రోప్లాస్టిక్ పరిమాణం పెరుగుతుండడం, ఆరోగ్యంపై ప్రభావం చూపడం ఆందోళన కలిగిస్తోంది. గర్భిణుల్లో మైక్రోప్లాసిక్ రేణువులు పెరుగుతున్నాయంటూ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పరికరం ద్వారా గర్భిణుల మావిలో మైక్రోప్లాస్టిక్ అవశేషాలు గుర్తించినట్టు న్యూ మెక్సికో హెల్త్ సైన్సెస్ యూనివర్సిటీ సైంటిస్టులు వెల్లడించారు. ఇలాంటి ప్రమాదకర మైక్రోప్లాస్టిక్ ప్లాసెంటాపై ప్రభావం చూపితే, అది భూమిపై ఉన్న అన్ని క్షీరదాలపై ప్రభావం చూపుతుందని పరిశోధనకు నేతృత్వం వహించిన మాథ్యూ కాంపెన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వాతావరణంలో కనిపించే మైక్రోప్లాస్టిక్‌లు దాదాపు 40 నుంచి 50 ఏళ్ల నాటివి కావచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, మన శరీరంలోని మైక్రోప్లాస్టిక్‌ల సాంద్రతలు పెరగడం వల్ల ఇన్‌ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి, పెద్దప్రేగు క్యాన్సర్, స్పెర్మ్ కౌంట్ తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉండవచ్చని మాథ్యూ కాంపెన్ చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యం సమస్య మరింత తీవ్రమవుతోందని పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. మనం దానిని ఆపకపోతే పర్యావరణంలో మరింత ప్లాస్టిక్ ప్రమాదం మరింతపెరిగిపోతుందని హెచ్చరించారు.

ఎండు ద్రాక్షతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



ఫీచర్స్ : డ్రై ఫ్రూట్స్, నట్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే ఈ రెండింటినీ రోజువారీ డైట్ లో చేర్చుకోవడం మంచిది. ఎండుద్రాక్షలు కూడా గుణాల నిధి, ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. ఖీర్, వెర్మిసెల్లి, హల్వా మొదలైన అనేక ఇంటి వంటలలో రుచిని పెంచేందుకు ఎండుద్రాక్షలను ఉపయోగిస్తారు. నీళ్లలో నానబెట్టిన ఎండుద్రాక్షను ప్రతిరోజూ ఉదయం తింటే, అది ఆరోగ్యానికే కాకుండా మీ చర్మానికి, జుట్టుకు కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

రైసిన్ న్యూట్రిషన్..

ఎండుద్రాక్ష పోషక విలువల పరంగా ఎంతో గొప్పది. ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బి-6, మాంగనీస్, ఐరన్, పొటాషియం, కాపర్ వంటి పోషకాలు ఇందులో లభిస్తాయి. అదే సమయంలో నీటిలో నానబెట్టి తినడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

రోగ నిరోధక శక్తి బలపడుతుంది..

ఎండుద్రాక్షలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ నానబెట్టిన తర్వాత వాటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. తద్వారా సీజనల్ వ్యాధులు, ఫ్లూ మొదలైన వాటి నుండి రక్షిస్తుంది.

రక్తహీనతను నివారిస్తుంది..

ఎండుద్రాక్షలో ఎక్కువ మొత్తంలో ఐరన్ లభిస్తుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వలన హిమోగ్లోబిన్ ఉత్పత్తి అవుతుంది. శరీరంలో రక్తహీనత లోపం ఉండదు. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే ఎండు ద్రాక్షను తీసుకోవాలి.

హృదయం ఆరోగ్యానికి..

పొటాషియం ఎండుద్రాక్షలో లభిస్తుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. తద్వారా మీ గుండెను ఆరోగ్యంగా ఉంటుంది.

జీర్ణక్రియ మెరుగుపడటం..

ప్రతిరోజూ ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్ ఉంటుంది. దీనితో మీరు అజీర్ణం, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి బయటపడొచ్చు.

బరువు తగ్గడంలో సహాయం..

ప్రతిరోజూ ఉదయం కొద్దిగా నానబెట్టిన ఎండుద్రాక్ష లేదా దాని నీటిని తాగడం వల్ల బరువు తగ్గుతారు. డైటింగ్ లో ఉన్నవారు ఉదయాన్నే నానబెట్టిన ఎండు ద్రాక్షను తినవచ్చు. మోతాదుకు మించి ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారని వైద్యనిపుణులు చెబుతున్నారు.

చర్మం ఆరోగ్యం కోసం..

ఎండుద్రాక్షలో ఉండే మూలకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది మీ చర్మం పై మచ్చలను తొలగిస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షను తినడం వల్ల కొల్లాజెన్‌ను పెంచుతుంది. ఇది చర్మాన్ని మెరిసేలా, యవ్వనంగా ఉంచుతుంది.

ఎముకలు దృఢంగా మారతాయి..

క్యాల్షియం ఎండుద్రాక్షలో కూడా ఉంటుంది. కాబట్టి దీని వినియోగం మీ ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం బలమైన విత్తడానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

కాలేయానికి ప్రయోజనకరమైనది..

ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం లేదా దాని నీటిని తాగడం మీ కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే దాని వినియోగం కాలేయాన్ని నిర్విషీకరణ చేస్తుంది.

శక్తి ..

నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల మీ శక్తిని కూడా కాపాడుకోవచ్చు. రోజంతా ఫిట్‌గా ఉండేందుకు మీ ఆహారంలో ఎండుద్రాక్షను చేర్చుకోవడం మంచి ఎంపిక.

ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ..

ఎండుద్రాక్షలో ఉండే మూలకాలు ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఇది మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఈ విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ముఖ్యం..

ఏదైనా పరిమిత పరిమాణంలో తీసుకోవడం అవసరం, అదే నియమం ఎండుద్రాక్షకు కూడా వర్తిస్తుంది. సహజ చక్కెర ఎండుద్రాక్షలో కనిపిస్తుంది. కాబట్టి రక్తంలో చక్కెర అధికంగా ఉన్నవారు ఖాళీ కడుపుతో తినకూడదు. అదే సమయంలో, ప్రతిరోజూ 5 నుండి 10 ఎండుద్రాక్షలు సరిపోతాయి. దీని కంటే ఎక్కువ ఎండు ద్రాక్ష తినడం మానుకోవాలి.

వేడి నీటిని అతిగా తాగుతున్నారా.. జాగ్రత్త! నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి..?



సాధారణంగా ప్రతి రోజూ ఉదయం గోరువెచ్చని నీరు తాగటం చాలా మందికి అలవాటు ఉంటుంది. అలాగే కొందరు వామ్‌వాటర్‌లో నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతుంటారు. ఇలాంటి అలవాట్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయిన భావిస్తారు. వేడి నీరు తాగటం వల్ల బరువు తగ్గుతారని, ఫ్లూ ఇన్ఫెక్షన్స్ నుంచి బయటపడవచ్చునని భావిస్తారు.. అంతేకాకుండా వేడి నీటి అలవాటుతో మలబద్ధకం సమస్య కూడా దూరమవుతుంది. అయితే, వేడినీరు ఎక్కువగా తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ మందగిస్తుంట. ప్రతిరోజు అన్నీ సమయాల్లో వేడి నీరు తాగితే శరీరం త్వరగా డీహైడ్రేట్ అవుతుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా వేడి నీరు తాగడం వల్ల మెదడు కణాల వాపుకు కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు. ఇది మానసిక సమస్యలకు దారి తీస్తుందని చెప్తున్నారు. సాధారణంగా నీటిని రోజుకు 4 లేదా 5 లీటర్లు తగాల్సిపుంటుంది. ఇలా తాగడం వల్ల శరీరంలోని అవయవాల పని తీరు సక్రమంగా జరుగుతుంది. కానీ సాధారణ నీటికి బదులుగా వేడినీటిని తరచూ తాగితే శరీరానికి అవసరమైన మోతాదులో నీరు త్రాగలేము. తద్వారా అదనపు సమస్యలు ఉత్పన్నమవుతాయి. ముఖ్యంగా వేడి నీరు ఎక్కువగా తాగటం వల్ల శరీరం బద్దకంగా మారిపోతుంది. అంతే కాకుండా మైగ్రేన్, తలనొప్పి, ఒళ్ళునొప్పులు వంటి సమస్యలు కూడా ఏర్పడతాయట. ఇంకా వేడి నీటిని అధికంగా తాగితే అన్నవాహికలోని సున్నితమైన కండరాలు దెబ్బతినే ప్రమాదం ఉందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. వేడినీరు తరచూ తాగడం వల్ల పెదాలు, గొంతు పొడిబారుతుంది. అంతే కాకుండా దంతాలకు తరచూ వేడినీరు తాకితే ఏనామిల్ పొర దెబ్బతిని పంటినొప్పి వంటి సమస్యలు ఉత్పన్నమౌతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి అధికంగా వేడి నీరు తాగకుండా కేవలం అనారోగ్యం బారిన పడినప్పుడు గోరు వెచ్చని నీరు త్రాగడం.. మిగిలిన సమయాల్లో కాచి చల్లార్చిన నీరు త్రాగడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

దానిమ్మ తొక్కలతో టీ, అద్భుత ప్రయోజనాలు



దానిమ్మ గింజలతో మంచి ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. శరీరం అంతటా రక్త ప్రసరణను మెరుగు పరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలాగే రక్తహీనతతో బాధపడేవారికి దానిమ్మ గింజల జ్యూస్ బాగా ఉపయోగపడతాయి. అలాగే దానిమ్మ తొక్కలతో చేసిన టీ రెగ్యులర్‌గా తీసుకుంటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మరి దానిమ్మ టీ ఎలా చేసుకోవాలో ఒకసారి చూద్దాం. దానిమ్మ తొక్కల్లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలుతో దానిమ్మ తొక్కలతో తయారు చేసిన టీని తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బాడీలోని మలినాల్ని బైటికి పంపించేందుకు, జలుబు దగ్గు, చర్మ సమస్యలు, జుట్టు రాలడానికి చికిత్స చేయడంలో సహాయపడతాయంటున్నారు నిపుణులు ఇంకా మధుమేహం, రక్తపోటు , కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో కూడా హెల్ప్ చేస్తుంది. దానిమ్మ తొక్కల టీ తయారీ: దానిమ్మ కాయనుంచి వలిచిన తొక్కల్ని శుభ్రంగా కడిగి తొక్కలను ఎండబెట్టాలి. ఇతర సందర్భాల్లో, మైక్రోవేవ్ ఉపయోగించి వేడి చేయవచ్చు. ఆ తరువాత, పీల్స్ బాగా చూర్ణం చేయాలి. దీన్ని తడి లేని సీసాలో నిల్వ ఉంచుకోవచ్చు. ఒక కప్పు నీటినిలో టీస్పూన్ దానిమ్మ తొక్కలను వేసి బాగా మరిగించాలి. దీన్ని చక్కగా వడకట్టి, రుచికి తగినట్టుగా తేనె కలుపుకొని తాగాలి. ఈ టీని రెగ్యులర్ గా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. బాడీ డీటాక్సిఫై: విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. శరీరంలోని నెగిటివ్ టాక్సిన్‌లను బయటకు పంపడంలో సహాయపడుతుంది. చర్మాన్ని బాగా హైడ్రేట్ గా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. వైరల్ జ్వరం, దగ్గు, గొంతు నొప్పి , సాధారణ జలుబు నివారణలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన దంతాలు: దానిమ్మ తొక్కలతో తయారు చేసిన టీ తాగడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది: దానిమ్మ తొక్కల్లో టానిన్లుతో పేగుల్లో మంట తగ్గుతుంది. పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తాన్ని కూడా శుభ్రపరుస్తుంది.

కాబోయే తల్లులకూ మేలు

చివరగా, గర్భిణీ స్త్రీలకు దానిమ్మ తొక్క చాలా మంచిదట. ముఖ్యంగా గర్భధారణ ప్రారంభంలో దాని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణం పాలీఫెనోలిక్ సమ్మేళనాలు ఫోలిక్ యాసిడ్ , విటమిన్ సీ ఎదుగుతున్న పిండానికి సరైన పోషకాహారాన్ని అందిస్తుంది. గర్భిణీ స్త్రీలు జీర్ణక్రియ సమస్యలను నివారిస్తుంది. ఇంకా పిగ్మెంటేషన్, జుట్టు రాలడం సమస్య ఉన్నవారు కూడా దానిమ్మతొక్కల టీని సేవించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com